సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

ఆదివారం 20-8-2017

రోగులతో కిక్కిరిసి ఉన్న నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రిలోని ప్రధానవార్డు



సుస్తీ!



జిల్లా కేంద్రంలో ఇళ్ల మధ్యనే ఉన్న మురుగు గుంటలు

మూడ్రోజులుగా ముసురు

- చాపకిందనీరులా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు
- ఆస్పత్రుల్లో పెరుగుతున్న రోగుల సంఖ్య
- పల్లెల్లో తెరచుకోని సబ్‌సెంటర్లు
- స్వైన్‌ఫ్లూ, ఇతర కేసులు నమోదైనా అప్రమత్తంకాని అధికార యంత్రాంగం

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: వర్షాకాలం.. ఇదీ సీజనల్ వ్యాధుల కాలంకూడా. ముసురు వర్షాలు మొదలయ్యాయంటే వ్యాధులు వేగంగా వ్యాపిస్తుంటాయి. కారణం రోజుల తరబడి ఇళ్లమధ్యన నీరు నిలవడం.. డ్రెయినేజీల్లో చెత్త పేరుకపోవడం.. వర్షపు నీటికి మురుగంతా రోడ్లపైకి చేరడం. ఫలితంగా

మిగతా 2వ పేజీలో ▶

మా ఊరికి ఎవరూ రారేం!



మా ఊర్లో ఉన్న చిన్న దవాఖానా (ఆరోగ్య ఉపకేంద్రం) ఏడాది కోసారి కూడా తెరవరు. ఏ సిస్టరమ్మ, ఏ డాక్టర్ కూడా రాడు. వీధుల్లో మురుగు కాలువలు పేరుకుపోయినయి. దోమలు నిద్రపోనిస్తలేవు. పిల్లలందరకి సుస్తి అయింది. గిప్పుడైనా వీధులను శుభ్రం చేస్తే బాగు. – కృష్ణారెడ్డి, పుల్జాల , నాగర్‌కర్నూల్

నేటి వీకెండ్‌లో..

కనుపాపే కాదంటే.. 7 లో

మలిసంధ్యలో మేమున్నామని! 8,9 లో

నేడు వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనాలు



ఆస్తిపన్నూ ఆన్‌లైన్‌లోనే..


ఇళ్లను జియో ట్యాగింగ్ చేస్తున్న అధికారులు (ఫైల్)

నాగర్‌కర్నూల్ టౌన్: మున్సిపల్‌శాఖలో సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇన్నాళ్లూ మున్సిపాలిటీ, నగర పంచాయతీలో ఆస్తి పన్ను, ఇంటి పన్ను లెక్కించేందుకు అధికారులు మ్యానువల్ విధానాన్ని అవలంభించేవారు. ఇప్పుడు రాష్ట్ర మున్సిపల్ శాఖ అందుకు స్వస్తి చెప్పింది. ఇంటి యజమాని పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచి పక్కా సమాచారంతో పన్నులను వసూలు చేయనుంది.

అక్రమాలను అరికట్టేందుకే..

గత సంవత్సరం వరకు ఆస్తి పన్నును అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లుగా లెక్కించేవారు. లెక్కింపులో ప్రభుత్వ ఖజానాకు జమ చేసేవాటిలో భారీ వ్యత్యాసాలు వస్తుండేవి. దీంతో ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో పన్ను చెల్లింపులు చేయడానికి భువన్ యాప్ పేరుతో కొత్త సాఫ్ట్‌వేర్‌ను నగర పంచాయతీల్లో అందుబాటులోకి తెచ్చింది. వాటిలో ఇది వరకే గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) ద్వారా పట్టణాల్లో జరుగుతున్న అక్రమ కట్టడాలు, అదనపు నిర్మాణాలకు సంబంధించి ఆస్తి పన్నును లెక్కించి అవినీతికి చెక్ పెట్టింది. తాజాగా భువన్ యాప్ ద్వారా ఇంటి పన్నును లెక్కించేందుకు పట్టణంలోని అన్ని భవనాల ఛాయాచిత్రాలను రెండు కోణాల్లో చిత్రీకరించి జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయనుంది. ఈ పనిని నగర పంచాయతీల్లోని బిల్ కలెక్టర్లకు అప్పగించింది. ఈ ప్రక్రియ నెల రోజులుగా శరవేగంగా కొనసాగుతూ జిల్లాలోని నాలుగు నగర పంచాయతీల్లో దాదాపుగా పూర్తి కావచ్చింది. ఈ ప్రక్రియ విజయవంతమైంతే నగర పంచాయతీలకు దాదాపు 30 శాతం ఆదాయం పెరుగుతుంది.

యాప్‌లో సమగ్ర సమాచారం

రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన భువన్ యాప్ పూర్తి సాంకేతికతను సంతరించుకుంది. ఇందులో సంబంధిత యజమాని ఇంటి స్థల విస్తీర్ణాన్ని ఎంటర్ చేస్తే అతడు కట్టాల్సిన ఇంటి పన్ను, గతంలో ఏవైనా పెండింగ్‌లో ఉంటే పూర్తి వివరాలు తెలుస్తాయి. అదేవిధంగా అతని ఇంటి ఫోటోలు కూడా కనిపిస్తాయి. ప్రతి ఇంటికి యజమానికి ఒక యూనిక్ ఐడీ సంఖ్యను కేటాయించి అన్ని వివరాలను ఆన్‌లైన్‌లోనే పరిశీలిస్తారు. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాలుగు నగర పంచాయతీల పరిధిలో మొత్తం 24వేల 807 గృహాలు ఉండగా అందులో 24వేల 358 గృహాల జియో ట్యాగింగ్ పూర్తి చేశారు. దాదాపు 95 శాతం పూర్తవగా ఒక నాగర్‌కర్నూల్ నగర పంచాయతీలోనే వందశాతం జియో ట్యాగింగ్ పూర్తయింది. అచ్చంపేట 85 శాతంతో జిల్లాలో చివరి స్థానంలో ఉంది. ఈనెల చివరి వరకు ఈ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. వచ్చే సంవత్సరం ఆస్తి పన్నుల మదింపు ఈ యాప్ ద్వారానే జరుగుతుంది. దీంతో అక్రమాలు చోటుచేసుకునే అవకాశం లేదు.

మున్సిపల్‌శాఖలో ఇకపై అక్రమాలకు చెక్

- నగరపంచాయతీలో ఆస్తిపన్ను లెక్కింపునకు భువన్ యాప్
- ప్రతి ఇంటినీ జియోట్యాగింగ్ చేస్తున్న అధికారులు
- శరవేగంగా సాగుతున్న ప్రక్రియ

జియో ట్యాగింగ్ చేసిన ఇళ్ల వివరాలు

నగర పంచాయతీ	గృహాలు	జియో ట్యాగింగ్ చేసినవి
నాగర్‌కర్నూల్	6731	6731
కొల్లాపూర్	5950	5935
కల్వకుర్తి	5895	5800
అచ్చంపేట	6231	5892

ఆదాయం పెరుగుతుంది



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భువన్ యాప్ ద్వారా నగర పంచాయతీలకు ఆదాయం పెరుగుతుంది. అలాగే పట్టణంలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు చోటుచేసుకోకుండా వెంటనే గుర్తించే అవకాశం ఉంది. ఇళ్ల యజమానులు తప్పుడు లెక్కలు చెప్పే అవకాశం లేకుండా వారి బిల్డింగ్‌లను పలు కోణాల్లో ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తున్నాం.

– జయంత్‌కుమార్‌రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్

ఫొటోగ్రాఫర్లు వృత్తిలో రాణించాలి

కలెక్టర్ శ్రీధర్

కందనూలు: ఎన్నో జ్ఞాపకాలను జీవితాంతం పదిలపరుచుకునే చిత్రాలను అందించే ఫొటోగ్రాఫర్లు ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వృత్తిలో రాణించాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ సూచించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక లహరీ గార్డెన్స్‌లో జిల్లా వీడియో, ఫొటోగ్రాఫర్ల సంఘం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కొత్తగా ఏర్పడ్డాక మొదటిసారి నిర్వహిస్తున్న ఈ దినోత్సవంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తాన్ని ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. జీవితాలను నిలబెట్టడానికి ఈ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రపంచంలో అనుకూల ఫొటోగ్రఫీ అభివృద్ధికి సహాయం అందించటానికి ఆస్ట్రేలియాలో 2009లో ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం జరపటానికి నిర్ణయం జరిగి 2010 నుంచి ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, తహసీల్దార్ శ్రీనివాసులు, డీపీఆర్వో రాంమోహన్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సుస్తీ!

మొదటి పేజీ తరువాయి

దోమలు వృద్ధి చెంది లేనిపోని వ్యాధులను తెచ్చి పెడుతుంటాయి. దానికితోడు జనావాసాల్లో పందులు, కుక్కలు, ఎలుకలు ఉండటంతో చిన్నారులు, వృద్ధులు తొందరగా వ్యాధుల బారిన పడుతుంటారు. మూడ్రోజులుగా ముసురు వర్షాలు కురుస్తున్నాయి. ఈ సమయంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే ఓ స్వైన్‌ఫ్లూ కేసు నమోదైంది. దాంతోపాటు సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండటంతో ప్రజలు ఆస్పత్రుల బాట పట్టారు.

స్వైన్‌ఫ్లూ కేసుతో ఆందోళన

గత వారం కిందట బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్ గ్రామంలో 60 సంవత్సరాల వృద్ధుడు స్వైన్‌ఫ్లూ బారిన పడ్డాడు. సకాలంలో కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లి వైద్యం చేయిస్తున్నారు. ఈ ప్రాణాంతక వ్యాధికి ప్రధాన కారణం అపరిశుభ్రత అనే విషయం అటు అధికారులకు, ఇటు వైద్యులకు తెలిసినా ఎవరిలో చలనం లేదు. కంటి తుడుపు చర్యగా కేవలం ఆ గ్రామాన్ని మాత్రమే సందర్శించి పనులు చేయించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, తండాలు, పట్టణాల్లోని ప్రధాన కాలనీల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాంతక వ్యాధులతోపాటు సీజనల్‌వ్యాధులు రాకుండా ఉంటాయి.

క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం..

జిల్లాలో 24 పీహెచ్‌సీ సెంటర్లు, నాలుగు సీహెచ్‌సీ సెంటర్లు, ఒక జిల్లా ఆస్పత్రితోపాటు ఆయా మండల కేంద్రాలకు అనుసంధానంగా గ్రామాల్లో 179 సబ్‌సెంటర్లు పనిచేస్తున్నాయి. ఇక్కడ 279మంది ఏఎన్‌ఎంలు, 912మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తుండగా మొత్తంగా 956మంది వైద్య సిబ్బంది ఉన్నారు. వీరితోపాటు కల్వకుర్తి, కొల్లాపూర్, అమ్రాబాద్, అచ్చంపేట సీహెచ్‌సీల పరిధిలో దాదాపు 400ల పైచిలుకు స్టాఫ్ నర్సులు, 52 మంది వైద్యాధికారులు అందుబాటులో ఉండగా 42మంది డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో పనిచేస్తున్నారు. గ్రామ స్థాయి నుంచే వ్యాధులు ప్రబలే పరిస్థితి ఎక్కువగా ఉంటుంది. చిన్నపాటి వ్యాధి సోకినప్పుడే ముందస్తు జాగ్రత్తలు పాటించడం, ప్రథమ చికిత్స చేయడం క్షేత్రస్థాయిలో ఏఎన్‌ఎంల బాధ్యత. కానీ అక్కడే నిర్లక్ష్యం జరుగుతోంది. సబ్‌సెంటర్లు కనీసం నెలలో ఒకటిరెండు సార్లు కూడా తెరవకపోవడం వారి పనితనానికి అద్దం పడుతోంది. గ్రామాల్లో ప్రజలకు సుస్తయితే అక్కడే నయం చేస్తే సరిపోతుంది. కానీ అక్కడ వైద్యం అందకపోవడంతో ఆరోగ్యం విషమించి పట్టణ ప్రాంతాలకు వస్తున్నారు. అప్పటికే పరిస్థితి చేజారిపోవడంతో వ్యాధులు ఇతరులకు కూడా సంక్రమిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని అదిగమించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ ఘోరంగా విఫలమైందని చెప్పకతప్పదు.



పుల్జాల గ్రామంలో తెరుచుకోని ఆరోగ్య కేంద్రం

పంచాయతీల పాత్రకూడా అంతంతే..

ప్రతి సంవత్సరం ఆయా గ్రామ పంచాయతీల్లో వ్యాధులు ప్రభలకుండా ముందస్తు ప్రణాళికల ప్రకారం మండల ప్రజా పరిషత్ నుంచి, గ్రామ పంచాయతీల నుంచి బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ వంటి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంది. వీటిలోనూ అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో ఎక్కడికక్కడ పారిశుధ్యం లోపిస్తోంది. ఫలితంగా ప్రస్తుతం చలి జ్వరం, దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాల వంటి వ్యాధులతో ప్రజలు ఆస్పత్రులకు చేరుతున్నారు. గ్రామాల్లో ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వ్యక్తిగత శుభ్రత, ఇంటి పరిసరాల శుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. వీటితోపాటు ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయడం, మురుగు కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లడం, గోడలకు దోమలు ప్రబలకుండా స్ప్రే చేయడం, తాగునీరు కలుషితం కాకుండా లీకేజీలు సరిచేయడం వంటి కార్యక్రమాలు చేయాలి. కానీ ఇవేవీ గ్రామాల్లో కనిపించడంలేదు. జిల్లాల పునర్విభజన జరిగి ప్రజలకు పాలనా సౌలభ్యం చేకూరినా క్షేత్రస్థాయిలో మార్పు రాకపోవడం బాధాకరం.

అప్రమత్తత అవసరం

ఈ సీజన్‌లో చిన్నపాటి జలుబు, దగ్గు వచ్చినా వెంటనే ఆస్పత్రికి వెళ్లకుంటే మరుసటి రోజే దాని ప్రభావం రెట్టింపు అవుతుంది. వృద్ధులు, వికలాంగులు, చిన్నారులైలకు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో వీరికి వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందుతాయి. గత వారంరోజులుగా వాతావరణంలో మార్పులు జరిగి చిరుజల్లులతో మోస్తారుగా వర్షాలు కురుస్తున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గడంతోపాటు పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో జ్వరం, మలేరియా, వాంతులు, విరేచనాలు, గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. గ్రామాలకు సరఫరా అయ్యే మంచినీటి బోర్లు, పైపులైన్ వద్ద లీకేజీలు లేకుండా చూసుకోవడం, వర్షపు నీటితో తాగునీరు కలుషితం కాకుండా, అపరిశుభ్రత లేకుండా చూసుకుంటే వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

నాలుగు నెలల్లో నమోదైన కేసుల వివరాలు

నెల	ఇన్‌పేషెంట్లు	వాంతులు, విరేచనాలు	టీబీ	మలేరియా	డెంగీ	స్వైన్‌ఫ్లూ	గున్యా
ఏప్రిల్	993	155	4	12	6	-	12
మే	1079	293	2	-	-	-	6
జూన్	947	204	4	-	-	-	6
జూలై	1198	358	2	-	-	1	2

శుభ్రత పంచాయతీల బాధ్యతే



పారిశుధ్యం గురించి పట్టించుకోవాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీలదే. వీధులు అపరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులు వస్తాయి. వర్షాలు కురుస్తున్నందున సబ్‌సెంటర్లు తెరచి వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఏ కేసు నమోదైనా వెంటనే తమ దృష్టికి తీసుకరావాలి.

– వెంకటదాసు, జిల్లా డిప్యూటీ వైద్యాధికారి

మామిడి విచిత్రం

కల్వకుర్తి రూరల్: చెట్లకు సాధారణంగా కొమ్మలకే ఆకులు కాస్తుంటాయి. ఏ చెట్టుకైనా అలాగే ఉంటుంది. అయితే కల్వకుర్తిలో ఓ మామిడి చెట్టుకు కొమ్మలతోపాటు కాండానికి ఆకులు మొలుస్తూ విచిత్రంగా కనిపిస్తుంది. పట్టణంలోని గాంధీనగర్ నివాసముంటున్న రమేష్ ఇంటి పెరట్లో పదేళ్ల కిందట నాటిన మామిడి చెట్టుకు ఈ విధమైన ఆకులు దర్శనమిచ్చాయి. కాండం మొత్తానికి ఆకులు రావడం పట్ల ఇంటి యజమానులు ఏమాత్రం గమనించలేకపోయారు. ఈ చిత్రాన్ని 'సాక్షి' కెమెరాలో బంధించింది.


కొమ్మకు కాసిన ఆకులు

ఎన్ఆర్ఐ చేయూత

కల్వకుర్తి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ అభాగ్యుడికి ఎన్నారై చేయూతనందించారు. మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన జగదయ్య అనారోగ్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు ఆర్థిక స్థోమత లేక ఎదుర్కొంటున్న కష్టాలను ఫేస్‌బుక్ ద్వారా గ్రామస్తులు వెలుగులోకి తెచ్చారు. దీంతో స్పందించిన అదే గ్రామానికి చెందిన కొవ్వూరి దినేష్ అనే ఎన్ఆర్ఐ అభాగ్యుడికి అండగా నిలిచారు. శనివారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి జగదయ్య కుటుంబ సభ్యులకు ఎన్ఆర్ఐ కొవ్వూరి దినేష్ అందజేసిన రూ.15 వేలను అందజేశారు.


నగదు అందజేస్తున్న సర్పంచ్ కృష్ణయ్య

సర్పంచ్ కృష్ణయ్య, ఉపసర్పంచ్ మదన్‌మోహన్ రావు తదితరులు దినేష్‌ను అభినందించారు. మరింత మంది దాతలు ముందుకువచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు నరేష్‌గౌడ్, వెంకటయ్య, యువకులు మధు, కల్యాణ్, జంగయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

పెస్టిసైడ్స్ షాపుల్లో తనిఖీలు


ఫెస్టిసైడ్స్ డబ్బాలు పరిశీలిస్తున్న ఏడీఏ ఖాద్రీ

అయిజ (అలంపూర్): ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపుల య జమానులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అలంపూర్ ఏడీఏ మహ్మద్‌ఖాద్రీ హెచ్చరించారు. శనివారం నగర పంచాయతీలోని ఫెస్టిసైడ్స్ షాపులపై స్థానిక ఏఓ శంకర్‌లాల్‌తో కలిసి ఏడీఏ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీచేసి స్టాక్‌పాయింట్‌ను పరిశీలించారు. లైసెన్స్‌లో పీసీ ఇన్‌క్లూడింగ్ లేని మందులను సీజ్ చేశారు. వాటి విక్రయాలను నిలిపివేయాలని ఆదేశించారు. విజయభారతి ట్రేడర్స్‌లో రూ.10,90,734 మందులను, శ్రీలక్ష్మి ట్రేడర్స్‌లో రూ.6,26,852 మందులను, లక్ష్మీశ్రీనివాస ఫర్టిలైజర్స్ షాపులో రూ.6,50,152 మందులను, కట్టకింది తిమ్మప్ప ఫర్టిలైజర్స్ షాపులో రూ. 27,31,566 మం దులపై విక్రయాలను రద్దు చేయాలని ఆదేశించారు. మొత్తం రూ.50,99,304 మందుల విక్రయాలను నిలిపివేశారు. అలాగే శ్రీలక్ష్మి పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ దు కాణంలో సరైన ఇన్‌వాయిస్‌లు, అనుమతులు లేకపోవడంతో రూ.55,745 విలువ చేసే ఎరువులను సీజ్‌చేసి కోర్టుకు అందజేశారు.

వీపనగండ్లలో నెమలి మృతి



వీపనగండ్ల (వనపర్తి): మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఓ జాతీయ పక్షి శనివారం రాత్రి మృతి చెందింది. స్థానిక హెడ్ కానిస్టేబుల్ గోపాల్‌రెడ్డి మృతిచెందిన నెమలి గురించి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే నెమలి అనారోగ్యంతో గాని, పాముకాటు వలన గాని మృతి చెంది ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.

నేర పరిశోధనలో సాక్ష్యాలు కీలకం

- చట్టాలు అమలు చేయడం పోలీసుల బాధ్యత
- నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు
- పోలీస్, న్యాయ వ్యవస్థ కలిసి పనిచేస్తే ఉత్తమ ఫలితాలు
- జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్



సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్

మహబూబ్‌నగర్ క్రైం: పోలీస్ అధికారి పరిశోధనలో పట్టుసాధిస్తే వృత్తిలో వచ్చే సవాళ్లను ఎదుర్కొని విజయం సాధించవచ్చని పాలమూరు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్ అన్నారు. సమాజంలో మారుతున్న పరిస్థితులను బట్టి చట్టాల రూపకల్పన జరుగుతుందని, వాటిని అమలు చేయడంలో పోలీస్ వ్యవస్థ నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అసహాయులకు రక్షణ కల్పించడానికి ఏర్పడిన చట్టాలను అమలుపర్చడంలో న్యాయవ్యవస్థ నిరంతరం కృషిచేస్తుందని, అదే సందర్భంలో నిందితులకు శిక్ష ఖరారు చేయడంలోనూ తగిన ఆధారాలు సేకరించడంలో పోలీసు పరిశోధనాధికారులు కృషిచేయాలన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నూతన చట్టాలపై జరిగిన ఒకరోజు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేరగాళ్లకు శిక్ష ఖరారు చేయడానికి న్యాయస్థానం ఎదుట అవసరమైన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టడంలో పోలీసులు తమ పరిజ్ఞానానికి పదును పెట్టాలని సూచించారు. శాంతిభద్రతల నిర్వహణలో పోలీస్ శాఖ బహుముఖాలుగా కృషి చేయాల్సి ఉంటుందని ఈ నేపథ్యంలో నేరగాళ్లకు శిక్ష ఖరారు అయ్యే విధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌తో కలిసి తగిన రీతిలో పరిశోధన సాగించాలన్నారు. ప్రతి కేసులో నేరస్థులకు శిక్ష ఖరారు చేయడంలో పరిశోధన అత్యంత ప్రధానమైందని, సాక్ష్యాధారాల సేకరణలో ఆధునిక పద్ధతులు పాటిస్తే ఫలితాలు వస్తాయన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేరాల తీవ్రతను గమనించి ప్రభుత్వం తగిన స్థాయిలో చట్టాలను రూపొందిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయా చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. బాధితుల మనోనిబ్బరాన్ని, చట్టాలపై నమ్మకాన్ని పెంచడంలో పోలీసు పాత్ర కీలకమన్నారు.

మహిళలపై వేధింపులు అరికట్టాలి..

హుజూరాబాద్ అడిషినల్ పీపీ సాంబశివారెడ్డి మాట్లాడుతూ నేర స్థలాన్ని సందర్శించి.. దర్యాప్తు అధికారి వ్యక్తిగత పరిశోధన వలన నేరస్థులపై ఒక అవగాహనకు రావచ్చన్నారు. మహిళలను వేధించడం, వారిపై అనాగరికంగా ప్రవర్తించటం దేశ సంస్కృతికి, గౌరవానికి భంగం కలిగిస్తున్నాయన్నారు. అత్యంత ముఖ్య నేరాలను పరిశోధించడంలో సాక్ష్యాధారాల సేకరణ ముఖ్యంగా నిలుస్తోందని వీటి వల్లే శిక్షలు ఖారారు అవుతుందన్నారు. నేరస్తులు విసురుతున్న స వాళ్లను ఎదుర్కోవడంలో పోలీసులు తమవంతు కృషి చేస్తున్నారని ఇదే సందర్భంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవడం వల్ల పరిశోధన మరింత సులభమవుతుందన్నారు. ఇటీవల కాలంలో నేరస్తులను పట్టుకోవడంలో పోలీసులు చేస్తున్న కృషి ప్రజల్లో ఆ శాఖపై నమ్మకం పెంచుతుందన్నారు. అనంతరం సాక్ష్యాధారాలను ఎలా సేకరించాలి అనే అంశంపై ఆయన ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీలు భాస్కర్, శ్రీనివాసరెడ్డి, న్యాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీవాణి, నాగరాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలగంగాధర్‌రెడ్డి, డీపీపీ రాజు, రామకృష్ణ, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి


భారతి (ఫైల్)

నారాయణపేట రూరల్: ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి చికిత్స పొందుతున్న ఓ విద్యార్థిని మృతిచెందింది. వివరాలిలా.. ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన బి.అశోక్ కుమార్తె భారతి(17) నారాయణపేటలోని సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది. అయితే మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన నర్సింహతో గత ఆరునెలలుగా పరిచయం ఉండటంతో శుక్రవారం ఆయనతో కలిసి లోకాయపల్లి జాతరకు ద్విచక్రవాహనంపై వెళ్లింది. ముందుగా తిమ్మప్పస్వామిని దర్శించుకుని లక్ష్మమ్మ గుడికి వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడింది. వెంటనే స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో డాక్టర్ల సూచన మేరకు ప్రథమ చికిత్స నిర్వహించి మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్‌కు, అటు తర్వాత హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. దీంతో కళాశాలలో ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి సెలవు ప్రకటించారు. తండ్రి ఫిర్యాదు మేరకు 'పేట' ఎస్‌ఐ–2 యాదగిరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే నర్సింహ బలంగా కొట్టడం వల్లనే తన కూతురు మృతిచెందిందని తన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు.

రోడ్డుపై దిగబడిన లారీ



పెద్దమందడి (కొత్తకోట): మండలంలోని పామిరెడ్డిపల్లి తండా వద్ద మిషన్ భగీరథ పనుల్లో భాగంగా తవ్విన కాల్వలో వనపర్తి నుంచి మహబూబ్‌నగర్ వైపు సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న లారీ శనివారం తెల్లవారుజామున అదుపుతప్పి దిగబడింది. దీంతో వనపర్తి, ఖిల్లాఘనపురం వైపు వెళ్లే వాహనాలకు ఉదయం మూడు గంటలపాటు తీవ్ర అంతరాయం కలగడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుకు అడ్డంగా లారీ దిగబడడంతో కిలోమీటరు మేర ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఉప సర్పంచ్ రమేష్‌నాయక్, పలువరు తండావాసులు జేసీబీ సహాయంతో లారీని పక్కకు తప్పించడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మిషన్ భగీరథ పనులను త్వరితగతిన పూర్తిచేయకపోవడం వల్లే పైపులైన్ కోసం తవ్విన కాల్వల్లో తరచూ వాహనాలు దిగబడి ఇబ్బందులకు గురవుతున్నాయని వాపోయారు.

వరకట్న వేధింపులకు వివాహిత బలి

మక్తల్: వరకట్న వేధింపులకు ఓ అబల బలైంది. ఈ సంఘటన మండలంలోని అనుగొండలో శనివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. అనుగొండ గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ అలియాస్ చందన(23)ను మహబూబ్‌నగర్ మండలం ధర్మాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్‌తో మూడేళ్ల కిందట వివాహం జరిపించారు. అప్పట్లో కట్నకానులు ఇచ్చారు. అయితే తనకు కట్నం తక్కువ ఇచ్చారని పెళ్లి జరిగిన ఏడాది నుంచే వేధింపులకు గురిచేస్తున్నారు. చిన్నపాటి గొడవలతోపాటు భర్త, అత్తామామల వేధింపులు అధికం కావడంతో ఆరు నెలల కిందట తల్లిగారింటికి వచ్చింది. అప్పట్లో మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్దమనుషుల సమక్షంలో రాజీ పడి భర్త వెంట భార్యను పంపించారు. అయితే మళ్లీ ఇటీవల వేధింపులు పెరిగాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మక్తల్‌లో తన తండ్రితో ఉన్న చందన హోటల్‌కు వెళ్లి తినడానికి ఏమైనా తీసుకురావాలని తండ్రిని కోరింది. ఆయన హోటల్‌కు వెళ్లగా చందన కనిపించకుండా పోయింది. తండ్రి వచ్చి చూడగా కనిపించకపోవడంతో ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. చందన ఊట్కూర్ మండలం కొల్లూర్ గేటు దగ్గర పురుగు మందు తాగి మక్తల్ వచ్చే ఆర్టీసీ బస్సు ఎక్కింది. దీంతో ఉప్పర్‌పల్లి స్టేజీకి దగ్గరకు వచ్చేసరికే అమె పరిస్థితి విషమించడంతో కొందరు తెలి సిన వ్యక్తులు ఆమె తండ్రికి ఫోన్ చేశారు. చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి.. అక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. అక్కడే పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. చందన తండ్రి ఫిర్యాదు మేరకు భర్త, అత్తామామలు, మరిదిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.


చందన (ఫైల్)

భర్తపై బంధువుల దాడి

మహబూబ్‌నగర్ క్రైం: మక్తల్ నుంచి శనివారం ఉదయం ఆస్పత్రికి చేరుకున్న చందన కుటుంబ సభ్యులు, బంధువులు ఆమె ఆత్మహత్యకు భర్త శివకుమార్ కారణం అంటూ అతనిపై దాడికి పాల్పడ్డారు. అత్యవసర విభాగం ఎదుట ఉన్న స్తంభానికి కట్టేసి చితకబాదారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని బంధువులకు సర్దిచెప్పి శివకుమార్‌ను విడిపించారు. ఆ తర్వాత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఓపెన్ డిగ్రీ, పీజీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ ప్రవేశాలకు ఈనెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని స్టడీసెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ కనక దుర్గ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు WWW. BRAOU. AC. INలో లాగిన్ అవ్వాలని పేర్కొన్నారు.

జోగులాంబను దర్శించుకున్న పోస్టుమాస్టర్ జనరల్

అలంపూర్ రూరల్: అలంపూర్ శ్రీ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం సాయంత్రం హైదరాబాద్ పోస్టు మాస్టర్ జనరల్ పి.విద్యాసాగర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి దేవస్థానం ఇన్‌చార్జ్ సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య ఆచారి ఆలయ మర్యాదలతో సాదరస్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రధాన ఆలయంలో ఏకవారరుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి దగ్గర శోడషోపచార పూజలు జరిపారు. ఆలయ అర్చక స్వాములు వారికి క్షేత్ర ప్రాశస్త్యాన్ని తెలిపి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. వేద ఆశీర్వచన మంత్రాలతో వారికి శేషవస్త్రాన్ని అందజేశారు.


స్వాగతం పలుకుతున్న అర్చక స్వాములు

కవులకు పుట్టినిల్లు పాలమూరు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఉమ్మడి పాలమూర్ జిల్లా కవులకు పుట్టినిల్లు అని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో కవిసమ్మేళనం నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తెలంగాణ ప్రాంతం సంస్కృతులు, సంప్రదాయాలకు పెట్టింది పేరు అని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రచించాలనే అంశాలపై కవులు తమ కవిత్వాలను రచించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్న వారికి బుద్ధి వచ్చేవిధంగా కవులు తమ గళాన్ని విప్పాలని కోరారు. జిల్లాలో ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుపడుతున్న వారికి బుద్ధి వచ్చేలా తమ కవితలు ఉండాలని కోరారు. గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతు బంగారు తెలంగాణలో కవులు భాగస్వామ్యంకావాలని కోరారు. తెలంగాణలో కవులకు మంచి పేరు ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కావాల్సిన రచనలు రచించాలని కోరారు. అనంతరం తెలంగాణ ఊరు, జీవన, విధానం కులవృత్తులు, కళలు, అనేక అంశాలపై కవులు తమ కవితలను వినిపించారు. తెలంగాణ పల్లె గొప్పతనంపై శివాజీ వినిపించారు. బాల్యంపైన, రాంచందర్‌జీ, కలియుగంపై సుభాష్‌రెడ్డి, శ్రీనిధి, నాగభూషణ్‌శర్మ, నారాయణ, అశోక్‌జీ, యాదయ్య, పుష్పలత, రాంమోహన్‌జీ, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసాచారీ తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ రాజేశ్వర్, డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంమూర్తి, జాగృతి జిల్లా కోకన్వీనర్ ప్రభాకర్, సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్‌రవికుమార్, నవీనాచారీ, శ్యాంప్రసాద్, లక్ష్మీ నారాయణ, భార్గవి, దేవి, శ్రీదర్, నవనీత్, అరవింద్, హరికృష్ణ పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ అలంపూర్ చౌరస్తా, జోగుళాంబ రైల్వే స్టేషన్ దగ్గర కల్కినగర్ డి.బ్లాక్‌లో గల 2.75 సెంట్ల ప్లాటు నెం. 398 అమ్మబడును. ధర 1,60,000/-. సెల్ : 99636 27718 [L-598144]

■ నాగర్ కర్నూల్ జిల్లా యందు Open Plots, Lands మరియు ఇండ్లు కొనబడును మరియు అమ్మబడును. 8790804284, 9908511353. [HA-48067]

■ Medchal HMDA Prime Villa Plots NH-44 Facing Venture Gated Community all Amenities Direct Access to Medchal Rly. Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

HOUSE FOR SALE

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

Education

EDUCATION

■ మదీన & నవభారత్ హిందీ పండిట్ కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note : మధ్యవర్తులను నమ్మవద్దు. సెల్: 88855 05185, 96426 57140 [L-598016]

TTC (D.ED) / TPT SEATS

■ 2016 - 17 TTC, (D.Ed), TPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. TTC కి అర్హత: ఇంటర్‌లో SC, ST 45%, BC, OC 50%. TPT కి అర్హత BA, స్పెషల్ తెలుగు, M.A (Telugu) ప్రిన్సిపల్, కర్నూలు. 93912 34134. [L-598229]

Services

BUSINESS OFFER

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడిదారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

GENERAL & LAPAROSCOPIC SURGEON

■ ★ Dr. M.D. జిలానీ M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం, అపెండెక్స్, మొలలు మొ॥. ★ డా॥ఫెహమీనా, (M.D.) గర్భిణి & స్త్రీ వ్యాధి నిపుణులు. K.G.N. హాస్పిటల్, K.V.R. గార్డెన్, కర్నూలు. 94417 64542. [L-597223]

KIDNEY SPECIALIST

■ డా॥ పి.ఎల్.వెంకటపక్కిరెడ్డి MD, DM మూత్రపిండ వ్యాధి నిపుణులు, బిపి, షుగర్, సంబంధిత కిడ్నీ వ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, కిడ్నీ మార్పిడి, ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్ నెఫ్రోప్లస్ చేయబడును. సంప్ర: స్మరణ్ కిడ్నీకేర్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 81066 51292. [L-598156]

SKIN

■ డా॥ ఎస్.కొండారెడ్డి, M.D., D.D., చర్మ వ్యాధుల నిపుణులు,ప్రొఫెసర్ (Retd.) క్లినిక్ : అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను N.R.Peta,కర్నూలు. చర్మవ్యాధులు, HIV / ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు చూడబడును. 08518-228666, 89787 66142 [L-598153]

Wanted

■ WANTED TEACHERS To teach primary Maths Higher English, Maths, Science, Academic Incharge, office boy's and ayas. Contact: 9032723565, 9703212340. [J-851334]

■ హైదరాబాద్‌లో PNSపెస్ట్ కంట్రోల్‌లో Maleహెల్పర్స్ బైక్ డ్రైవింగ్ వచ్చిన వారు కావలెను. అ: 10th పాస్/ ఫెయిల్. వయస్సు: 20-28 సం॥లు. మంచి జీతం,వసతి+ భోజనం కలదు. ఫోన్: 7095362794. [H-693777]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

■ వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి A: 18-35, Q: 10^{th} & Above@Grow Dr.Reddy Foundation క్లాక్ టవర్ Sec'bad.Ph: 9000714503/ 9177787042 [H-693520]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 8297057216 [C-617232]

■ కొత్తగా ప్రారంభించిన మా సంస్థ నందు 26 సం॥ల లోపు యువతీ / యువకులు 21 మంది కావలెను. అర్హత: 7th - ఇంటర్ (P/F) జీతం: 5000 + 3000/- ప్రమోషన్‌లో 12500/- ఫ్రీ రూం, నో ఫీజు. 97019 69594. MBNR. [L-598217]

R/E WATNED

■ WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధంలేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు - సాక్షి, మేనేజర్

క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 135/-
అదనపు లైనుకు రూ. : 40/-
సంప్రదించండి
9705013330
9705135557
9010234478
9010522215

జాతీయస్థాయి పోటీల్లో పతకాలు


పతకాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపల్

నవాబుపేట(జడ్చర్ల): జాతీయ స్థాయి బుడో కాన్ కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సిద్దార్థ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బంగారు, వెండి పతకాలను సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ రూప తెలిపారు. శనివారం జడ్చర్లలో జరిగిన రెండో జాతీయ స్థాయి పోటీలలో 12ఏళ్ల బాలుర విభాగంలో అజయ్ బంగారు పతకం, అభినవ సాయి వెండి పతకం సాధించారు. అలాగే 14ఏళ్ల కటాస్‌లో విజయ్ బంగారు పతకం, అశ్వక్ వెండి పతకం సాధించారని తెలిపారు. వీరిని ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ ఇందిరాదేవి, సర్పంచ్ వీరప్ప, ఎంఈఓ అనంతప్ప, మాజీ ఎంపీపీ నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రంగారావు అభినందించారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన సంచార జాతుల నేతలు

ధరూరు(గద్వాల): తమకు నేటికీ కులధ్రువీకరణ పత్రాలు లేక అవస్థలు పడుతున్నామని, తమను బీసీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని సంచారజాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు బొప్నలి రమేష్ కోరారు. శనివారం వారు హైదారాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ఉన్న ప్ర ధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమి షన్ చైర్మన్ బీఎస్ రాములును కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన 6నెలల్లో న్యా యం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.


బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందిస్తున్న జిల్లా నాయకులు

జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య


టీయూడబ్ల్యూజే నాయకులకు సర్క్యులర్ అందిస్తున్న డీఈఓ సోమిరెడ్డి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మహబూబ్‌నగర్ జిల్లాలోని జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డీఈఓ సోమిరెడ్డి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాల్లో అక్రెడేటెడ్ జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా శనివారం డీఈఓ సర్క్యులర్ జారీ చేశారు. ఈ మేరకు శనివారం తన చాంబర్‌లో టీయూడబ్ల్యూజే(హెచ్-143) నాయకులకు ఆ సర్క్యులర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఇద్దరు సంతాపంలో ఒకరికి ఉచితంగా, మరొకరికి ఫీజులో 50శాతం మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు ఈ సర్క్యులర్‌ను పాస్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్ డీఈఓకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు మోహన్‌దాస్, నాగరాజు తదితరులు ఉన్నారు.

హలో సాక్షి..
నాగర్‌కర్నూల్ : 9493080108,
రూరల్ : 9553955696
టౌన్ : 9505219990
విద్యావిభాగం : 9059215121, 9704575988,
వ్యవసాయం : 9666846909,
నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
కందనూలు : 9705377191
తాడూరు : 9440069118
తెలకపల్లి : 9705347087
తిమ్మాజీపేట : 8500180506
బిజినేపల్లి : 9505507693



మన నాగర్‌కర్నూల్
సాక్షి
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

పార్కింగ్ సౌకర్యం కల్పించాలి



కందనూలు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ద్విచక్రవాహనాలు నిలుపడానికి పార్కింగ్ సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు. బస్సులు నిలిపేచోట తమ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

జాగ్రత్త సుమా!

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం
- కనిపించని నివారణ చర్యలు
- అలసత్వం వహిస్తున్న ఆరోగ్యశాఖ

కందనూలు: వర్షాకాలం ఆరంభమై రెండు నెలలు దాటింది. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తత చేయాల్సిన ఆరోగ్య శాఖ అధికారులు నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. పట్టణంలోని పలు లోతట్టు కాలనీలలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలలోకి వర్షపు నీరుచేరి మడుగులను తలపిస్తున్నాయి. పందులు, దోమలు, మడుగు నీటిలో చేరడంతో దుర్వాసన వెదజల్లుతోందని ఆయా కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. భారీ వర్షాలకు డ్రైనేజీ పొంగిపొర్లుతూ.. రోడ్లపై పారుతున్నా ఎలాంటి చర్యలు చేపట్టకుండా అధికారులు అలసత్వం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పత్తాలేని నివారణ చర్యలు

ప్రస్తుతం వాతవరణంలో వస్తున్న పలు మార్పుల వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా డెంగ్యూ, కలరా, పచ్చకామెర్లు, అతిసార వంటి వ్యాధులు ప్రభలుతున్నాయి. పట్టణంలో మురికివాడలతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో అత్యధికంగా కేసులు నమోదు అవుతున్నాయని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటి నివారణకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సింది పోయి, తమకు పట్టన్నట్లు వ్యవహరించడం చర్చనీయంశంగా మారింది.



పట్టణంలో ఐసీఐసీఐ బ్యాంకు వద్ద పందుల సంచారం

అవగాహన కలిగి ఉండాలి



సీజనల్ వ్యాధులపై ప్రజలకు పూ ర్తిస్థాయిలో అవగా హన అవసరం. లేకుంటే వచ్చే వ్యాధుల పట్ల ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. వాంతులు, వీరేచనాలు కలిగిన సంబంధి డాక్టర్‌ను సంప్రదించాలి.

– డా.రమేష్‌చంద్ర, నాగర్‌కర్నూల్

అప్రమత్తత చేయాలి



సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించడం తోపాటు, అందుకు తగ్గ చర్యలు చేపట్టాలి. లోతట్టు కాలనీలలోని ప్రజలను అప్రమత్తత చేయాలి. ఇందుకు అధికారులు కృషి చేయాలి.

– సురేష్, నాగర్‌కర్నూల్

న్యూస్ బాక్స్

టీ-మాస్ జిల్లా సదస్సుకు తరలిరండి

నాగర్‌కర్నూల్ క్రైం: టీ-మాస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, దేశ్యానాయక్, లక్ష్మణ్ తదితరులు పిలుపునిచ్చారు. శనివారం టీ-మాస్ ఫోరం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆదివారం లహరీ గార్డెన్స్‌లో 300 ప్రజాసంఘాల ఆధ్వర్యంలో టీ-మాస్ సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సమస్యలపై పోరాడుతున్నామన్నారు.

నాగనూల్‌లో స్వచ్ఛభారత్

నాగర్‌కర్నూల్‌రూరల్: నాగనూల్ ఎస్సీకాలనీలో నెలకొన్న సమస్యలపై అక్కడి నేతలు స్పందించడం లేదన్న ఆరోపణతో కాలనీ యువకులు స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ పరిష్కరిస్తే బాగుంటుందని రాజు, శంకర్, సుల్తాన్, వెంకటయ్య, చిన్నయ్య, బాల్‌నాగయ్య, స్వామి తదితరులు అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కంపచెట్లను తొలగించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నాగర్‌కర్నూల్: పట్టణంలోని 11 వార్డులో పెట్రోల్‌బంక్ వెనకాల నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం కౌన్సిలర్ ఖాజాభాను ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులు ప్రారంభిస్తున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హబీబ్, పద్మమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు గౌస్, భాస్కర్‌గౌడ్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదుపై వీడియో కాన్ఫరెన్స్

తాడూరు: మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో శనివారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సంబంధించిన ఆధార్ నమోదుపై వీడియో కాన్ఫరెన్స్‌పై స్కూల్ డైరెక్టర్ కిషన్‌రావు సూచనలు, సలహాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సంబంధించిన పూర్తి వివరాలు, రిజిస్టర్లలో నమోదు చేసిన డేటాతో మరో జాబితా తయారు చేసి కంప్యూటర్లో పొందుపర్చాలన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడలు

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన మండల స్థాయి విద్యార్థుల క్రీడలు విజయవంతంగా ముగిశాయి. ఈ క్రీడలలో మండలంలోని 22 పాఠశాలల నుంచి 522 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శాంతమ్మ, జెడ్పీటీసీ కొండా మణెమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, రన్నింగ్, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ తదితర క్రీడలు కొనసాగగా.. ప్రతిభ చూపిన 82మంది విద్యార్థులను నియోజకవర్గ క్రీడలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ జయశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 22పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.



జెండా ఊపి క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

సామూహిక హరితహారం

తాడూరు: మండలంలోని మేడిపూర్ దుందుబీ నది పరివాహక ప్రాంతంలో శనివారం ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఓ సిద్ధార్థ, ఈసీ రవిరాజు, సర్పంచ్ లక్ష్మమ్మల ఆధ్వర్యంలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మూడో విడత హరితహారంలో 2లక్షలకుపైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించామని, అక్కడ ఉపాధి కూలీలతో గుంతలు తీయించి నాటేందుకు సిద్ధమయ్యామన్నారు. సామూహికంగా మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఏ యాదగిరిరెడ్డి, ఎఫ్ఏ శ్రీనివాసులు, కూలీలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధికారులు

కలుపు మొక్కలపై అవగాహన వారోత్సవాలు

నాగర్‌కర్నూల్: పాలెం వ్యవసాయ కళాశాలలో శనివారం వయ్యారి భామ కలుపుమొక్కలపై అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జోసెఫ్ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి వయ్యారిభామ దుష్పలితాలు, వాటి నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో ర్యాలీ నిర్వహించి కళాశాల చుట్టుపక్కల ఉన్న వయ్యారిభామ చెట్లను తొలగించారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జోసెఫ్

లోకల్ వాయిస్

కంచెలు ఏర్పాటు చేయాలి



కందనూలు: పట్టణంలో ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయలేదు. ఆయా కాలనీలలో చిన్నారులు కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఆడుకుంటుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందో తెలియక కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కంచెలు ఏర్పాటు చేయాలి.

– వహీద్, నాగర్‌కర్నూల్

చెత్త తొలగించాలి



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో పదిరోజుల కిందట వేసిన చెత్తను తొలగించాలి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెత్తలోకి వర్షపు నీటితోపాటు, పందులు వచ్చి చేరడంతో దుర్వాసన వస్తుంది. ఆర్టీసీ, నగరపంచాయితీ అధికారులు స్పందించి చెత్తను తొలగించాలి.

– సురేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు / మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం
గరిష్టం కనిష్టం
28.2/24.0
20.6/22.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

జూరాలకు 2,232 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



కుడి కాల్వలో పారుతున్న జూరాల నీరు

ధరూరు (గద్వాల): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి స్వల్పంగా ఇన్‌ఫ్లో వస్తుంది. పీజేపీ అధికారుల కథనం ప్రకారం.. శనివారం ప్రాజెక్టుకు 2,232 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటి నిమిత్తం ఎడమ కాల్వ ద్వారా 1,490, కుడి కాలువకు 980, సమాంతర కాల్వకు 44 క్యూసెక్కులు వదిలారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 2,591 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. కర్ణాటకలో ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు నీటిమట్టం 129.72 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 128.19 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు 3,003 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా కాల్వలు, విద్యుదుత్పత్తి ద్వారా అదేస్థాయిలోనే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 28.18 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టుకు 2011 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 582 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పీజేపీ అధికారులు పేర్కొన్నారు.

‘నల్లగొండకు నీరు తరలించొద్దు’

భూత్పూర్ (దేవరకద్ర): శ్రీశైలం కన్నా నాగార్జునసాగర్‌లో ఎక్కువ నీరుంటుందని, నాగార్జునసాగర్ నుంచి నల్గొండకు నీరు తీసుకెళ్లాలి కానీ.. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి నల్గొండను నీరు తరలించరాదని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి అన్నారు. శనివారం భూత్పూర్ ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వామన్‌కుమార్, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వందనం శ్రీనివాస్‌తో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతలను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చినందున ఎగువన మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రాంతం శాశ్వత ఎడారిగా మారే పరిస్థితి ఉందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని భూములను ముంచుతూ నల్గొండకు నీరందించేందుకు నార్లాపూర్– డిండి ఎత్తిపోతల పథకం చేపట్టడంతో ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పాలమూరు జిల్లాలో సాగునీరు కరువై.. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పాలమూరు నుంచి ప్రజలు వలస బాట పడుతున్నారన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న రాఘవాచారి తదితరులు

రెండు భాగాలుగా విభజించాలి..

పాలమూరు– రంగారెడ్డి పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని, పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని, నిర్మాణం చివరలో ఉన్న కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ పథకాలను వెంటనే పూర్తి చేయాలని, చంద్రసాగర్ నుంచి అమ్రాబాద్ ఎత్తిపోతలు, తుమ్మన్‌పేట నుంచి బల్మూరు ఎత్తిపోతలు, నెట్టెంపాడు ద్వారా గట్టు హైలెవల్ కాల్వ చేపట్టాలన్నారు. వనపర్తి జిల్లాలో నీరందని మండలాలకు సాగునీరందించాలని, ఆర్డీఎస్ ద్వారా తెలంగాణ సరిహద్దు దగ్గర 15.9 టీఎంసీల నీరు సాధించాలన్న ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శనివారం నుంచి ఈ నెల 27 వరకు పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా అంతటా తొమ్మిదిరోజుల పాటు ప్రచారోద్యమం, 28న జిల్లాలోని 14 నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజాస్వామికవాదులు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాప్రతినిధుల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమస్యను పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ ఆయా కార్యక్రమాలకు సంబంధించి కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, శివరాజ్ పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సేవలు		
సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



పత్తి పంటపై రైతులకు అవగాహన

నాగర్‌కర్నూల్: కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శిరీష, డాక్టర్ జగన్ మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పలువురు పాలెంలో శనివారం పత్తి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిని తొలి దశలో పచ్చదోమ, తెల్లదోమ, ఆకు లోపలి భాగంలో చేరి రసం పీల్చుకుంటాయని, దీని వల్ల పైరు పెరుగుదల క్షీణిస్తుందన్నారు. ఈ పురుగుల ఉధృతిని తగ్గించుకునేందుకు ప్లాస్టిక్ డబ్బాలనే ఉచ్చు పరికరాలుగా మార్చుకునేందుకు డబ్బాలకు పసుపు కవరు అంటించాలని లేకుంటే పసుపు పెయింట్ పూయాలన్నారు. అది ఆరాక గ్రీసును పూసి డబ్బా లోపలి భాగంలో కర్రను అమర్చి మట్టిలో కర్రను పాతేయాలన్నారు. పసుపు రంగు ఆకర్షణకు గురై దోమలు డబ్బాకు అంటుకుని చనిపోతాయన్నారు. మొక్క పూత దశలో ఉన్నప్పుడు గులాబీ కాండం తొలుచు పురుగు ఆశిస్తాయని దీని నివారణకు లింగాకర్షక బుట్టలను 3 నుంచి 6 వరకు అమర్చాలన్నారు. ఒకవేళ ఒక్కో బుట్టలో 7 నుంచి 8 తల్లి పురుగులను గమనిస్తే ఎకరాకు 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలను అమర్చాలన్నారు. అవసరాన్ని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమాన్ని విద్యార్థినులు లావణ్య, సోనల్, లత, సౌజన్య, గీర్వాణి, సుష్మ నిర్వహించగా సుమారు 40 మంది రైతులు పాల్గొన్నారు.

సాగులో ఆధునిక పద్ధతులు

మదనాపురం (కొత్తకోట): వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త బీకే సింగ్ రైతులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో నూతన భారత్‌మంతన్ సంకల్ప సేయసిద్ధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాగులో నూతన యాజమాన్యపద్ధతులు, మెళకువలు అనే అంశంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని శాస్త్రవేత్త బీకే సింగ్ సూచించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త రాజేంద్రకుమార్ వివిధ పంటల్లో సస్యరక్షణ వంటి అంశాలను రైతులకు వివరించారు. ఉద్యాన పంటలపై శాస్త్రవేత్త సురేష్ కుమార్ తెలియజేశారు. రాజశేఖర్‌రెడ్డి, విస్తరణ శాస్త్రవేత్త పూజా చౌదరి, కేవీకే శాస్త్రవేత్తలు మస్తానయ్య, అనిత, తులసి లక్ష్మీ, సదానందం, ఆయా గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	144	168

తల్లిదండ్రులను బయటకు పంపాలనుకోవడం సరికాదు



మహబూబ్‌నగర్ క్రైం: జీవన శైలిలో వేగంగా వస్తున్న మార్పులతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమేణా కనుమరుగైంది. పలువురు తమ తల్లిదండ్రులను అనాథ శరణాలయాల్లో లేకుంటే ఒంటరిగా వదిలేసి వెళ్తున్నారు. దీంతో యోగక్షేమాలను దగ్గరుండి చూసుకునే వారు లేక పెద్ద వాళ్లు కుమిలిపోతున్నారు. ప్రస్తుతం మంచి ఉద్యోగం, ఉన్నత స్థానాల్లో ఉన్న వారే కాకుండా మానసికంగా సక్రమంగా లేని వాళ్లు తల్లిదండ్రుల విషయంలో ఇలాంటి నిర్ణయాలకు పాల్పడుతారు. తల్లిదండ్రులను ఇంట్లో నుంచి పంపించాలనుకోవడం బాధ్యత రహితం. నా వద్దకు వచ్చిన కేసులన్నింటిని సంబంధిత బాధితులతో పాటు పిల్లలను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నాను.

- వంగీపురం శ్రీనాథాచారి, సైకాలజిస్ట్



కందనూలు: వట్టెం ప్రశాంతి ఆశ్రమంలో వృద్ధులు



ఐదులక్షల మంది వృద్ధులు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఐదులక్షల పైచిలుకు వృద్ధులు ఉన్నారు. వారిని సంరక్షించడానికి ఒక శాఖ కూడా ఉంది. కానీ ఇటూ అధికారులు అటూ పిల్లలు పట్టించుకోకపోవడం వందల సంఖ్యలో వృద్ధులు రోడ్లపై బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సంఘటనలు ఎన్నో కన్పిస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఉన్న బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ఉండే వృద్ధులు మొత్తం పిల్లల నుంచి నిరాధారణకు గురయి ఎలాంటి రాదరణ లేకపోవడంతో చివరకు యాచిస్తున్నారు.

ఆదరణ అవసరం

గద్వాల అర్బన్: వృద్ధాప్యానికి పేద, మధ్య తరగతి, ఉన్నత వర్గం అంటూ తేడా లేదు. కొడుకులు, కోడళ్ల ప్రేమానురాగాలకు దూరమై ఆ ఊబిలో నుంచి ఎప్పుడు బయటపడుదామా అని ఎదురుచూస్తుంటారు. చివరి దశలో ఇబ్బందులు పడుతున్న సీనియర్ సిటిజన్స్‌కు ఓ ఆశ్రమం అవసరం. జోగుళాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ ప్రాంతాల్లో గ్రామీణ వాతావరణ కలిగి ఉంది. తల్లిదండ్రులను భారంగా భావించి ఆశ్రమంలో విడిచిపట్టే సంస్కృతి ఇంకా రాలేదు. జిల్లా ఏర్పాటు నుంచి 10మంది మాత్రమే కార్యాలయంలో సంప్రదించారు. త్వరలో సీనియర్ సిటిజన్స్‌తో సమావేశం ఏర్పాటు చేస్తాం. ప్రత్యేక భవన విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం. ఎన్‌ఆర్‌ఐలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి.



- అరుణ, డీడబ్ల్యూఓ, గద్వాల

కనుపాపే కాదంటే..

మహబూబ్‌నగర్ క్రైం: తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడు.. పుట్టనేమీ వాడు గిట్టనేమి.. పుట్టలోనా చెదలు పుట్టవా గిట్టవా.. విశ్వదాభిరామ వినుర వేమ! అలనాడే సమాజాన్ని ఆసాంతం చదివిన యోగి వేమన మాటలు అక్షరాలా నిజమవుతున్నాయి.. పుట్టుకకు కారకులు, ఎదుగుదలకు సారథులు, సమాజానికి మనకూ మధ్య వారధులు అమ్మానాన్నలు. కానీ నేడు పేగుతెంచుకు పుట్టిన వారు తమను సాకడం లేదంటూ పండటాకులు పోలీస్‌స్టేషన్ మెట్లెక్కుతున్న సంఘటనలు ఉన్నాయి.. నేడు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఈ వారం వీకెండ్..

- ★ మలిసంధ్యలో వృద్ధుల ఇబ్బందులు
- ★ తల్లిదండ్రుల సంక్షేమంపై పలువురి అనాసక్తి
- ★ న్యాయం కోసం పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు
- ★ కౌన్సెలింగ్ ఇచ్చినా కనిపించని మార్పు
- ★ నేడు వయోవృద్ధుల దినోత్సవం

పిల్లల చిటికెన వేలు పట్టుకుని.. నడకను నేర్పి.. కంటికి రెప్పలా కాపాడుకుంటారు తల్లిదండ్రులు. ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొని, చదువు సంధ్యలు చెప్పించి పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తారు.. సంపాదించిన సొమ్మంతా వారి కోసమే ధారపోస్తారు.. కానీ బుక్కెడు బువ్వ కోసం పిల్లల ముందు చేయిచాచి అడుగుతున్న వృద్ధుల దయనీయస్థితిని నేడు చాలా చోట్ల నిత్యం చూస్తున్నాం. జీవన మలిసంధ్యలో ఉన్న వారికి చీకట్లు ముసురుకుంటున్నాయి.. కనుపాపలను వదిలేస్తే కాఠిన్యమేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలు పిల్లల నిరాధారణకు గురవుతున్న వృద్ధులకు అండగా నిలువాలని కోరుకుంటున్నారు.



జడ్చర్లలోని వయోవృద్ధుల సేవాకేంద్రం

ఫిర్యాదు చేసే విధానం

బాధితులు తమకు తాముగా ఫిర్యాదు చేయవచ్చు. చేతకాని పరిస్థితులలో ఇతర వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయించవచ్చు. సంతానం ద్వారా తమకు జరుగుతున్న అన్యాయాన్ని నేరుగా ట్రిబ్యునల్(ఆర్డీఓ స్థాయి అధికారులు) తీసుకెళ్తే ఆ కేసును వారు సుమోటో(స్వచ్ఛంద)గా స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు ప్రస్తుతం నివసించే స్థలం గతంలో ఉన్న ప్రాంతం పిల్లలు లేదా బంధువులు నివసించే ప్రదేశాల్లో దరఖాస్తు ఇవ్వవచ్చు. ఎద్దైనా ఒక వ్యక్తి వృద్ధిడిని పోషించకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తే సెక్షన్–25 ప్రకారం అతడికి మూడునెలల వరకు జైలు జీవితం లేదా రూ.5వేల జరిమానా లేదా రెండు శిక్షలనూ ఖరారు చేస్తుంది. పోషిస్తానని నమ్మించి వృద్ధులకు సంబంధించిన ఆస్తి పాస్తులను బదిలీచేయించుకుని ఆ తర్వాత వారిని విస్మరిస్తే ఆ ఆస్తికి సంబంధించిన దస్తావేజులు రద్దవుతాయి.

చట్టాలు..

బంధువుల నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రుల కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, సంక్షేమ(ది మెంటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ యాక్టు) చట్టాన్ని రూపొందించింది. జమ్మూ కాశ్మీర్ మినహా దేశమంతటా అమలు చేస్తోంది. ఈ చట్టం బాధిత తల్లిదండ్రులకు బాసటగా నిలుస్తోంది. అన్ని విధాల న్యాయం జరిగేలా వివిధ సెక్షన్ల కింద విపులంగా వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్ చట్టం 2011లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం చట్టాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగింది. ఎవరైతే వృద్ధులు వారికి వారు పోషించుకోలేని సంపాదించుకోలేని స్థితిలో ఉండటంతో పాటువారి ఆస్తి పాస్తుల ద్వారా ఎలాంటి సంపాదన లేనివారు ఈ చట్టం కింద దరఖాస్తు చేసుకోవచ్చు. సంతానంలో ఒకరిద్దరు లేదా అందరిపైనా ఒకవేళ పిల్లలు లేని వృద్ధులైతే వారి బంధువులపైనా ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించారు.



ప్రతి సోమవారం..

మా పిల్లలు మమ్మల్ని కొట్టి.. మా ఆస్తి తీసుకుని బయటకు పంపించారని ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ వద్దకు ఒకటి లేదా రెండు కేసులు వస్తుంటాయి. కొడుకులు మమ్మల్ని ఆదరించకుండా ఇబ్బందులు పెడుతున్నారని న్యాయం చేయాలని కోరుతున్నారు. బాధితుల నుంచి ఫిర్యాదులు తీసుకున్న తర్వాత వారి పిల్లలను పిలిపించి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించిన కొన్ని రోజులలోనే మాములు పరిస్థితి వస్తుంది. దీంట్లో అధికంగా చదువుకున్న వారే ఉండటం విశేషం. లోకజ్ఞానం ఉండి చదువుకున్న పిల్లలే అధికంగా తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసున్నట్లు చెబుతున్నారు.

weekend 8



సాక్షి
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

ఆదర్శం చంద్రశేఖర్ చేయూత


అధునాతన వృద్ధాశ్రమ భవనం

- ఉన్నదంతా అనాధ వృద్ధుల ఆశ్రమం కోసమే..
- అధునాతన సౌకర్యాలతో ఆశ్రమం ఏర్పాటు

కోస్గి(నారాయణపేట): స్వార్థపూరితంగా ఆలోచించే నేటి సమాజంలో తనకున్నదంతా జీవితం చివరి గడియలు గడుపుతూ అందరు ఉండి కొందరు, ఎవరూలేక మరికొందరు నిరాధారణకు గురవుతున్న వృద్ధుల కోసం ఖర్చు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు విశ్రాంత అధ్యాపకుడు చంద్రశేఖర్. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా పని చేసి 2015లో పదవీ విరమణ పొందారు పిన్నంరాజు చంద్రశేఖర్. పదవీ విరమణ అనంతరం అనాధలకు, వృద్ధులకు తనవంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా తన తల్లి స్మారకార్థం రాజరాజేశ్వరి స్మారక సదన్ పేరుతో రూ.60లక్షల వ్యయంతో సొంతంగా స్థలం కొనుగోలు చేసి అధునాతన సౌకర్యాలతో ఉచిత అనాధ వృద్ధాశ్రమం నిర్మించారు. భవనంలో వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన మొక్కలను పెంచి ఆహ్లాదకరమైన వాతవరణాన్ని సృష్టించారు. వృద్ధులు తమ సొంతింటిని, వదిలి వెళ్లిన వారిని మరచిపోయేలా అన్నీ రకాల సౌకర్యాలు కల్పించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న వృద్ధాశ్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం కోడంగల్ నియోజకవర్గ పరిధిలో సర్వే చేయించి అనాధలైన వృద్ధులు, నిరాధారణకు గురైన వారి వివరాలు సేకరించి ఆదరిస్తున్నారు. ఇప్పటివరకు ఆశ్రమంలో చేరిన ఆరుగురు వృద్ధులు కొంతకాలం ఉండి వెళ్లిపోయారు. 2015లో తెలంగాణ రాష్ట్రం అందించిన అవార్డుల్లో ఉత్తమ సామాజిక సేవకుడిగా మండల స్థాయిలో అవార్డు అందుకున్నారు.

సేవా చేయడ... సంతృప్తి

లేనివారికి చేయూ...
లోనే సంతృప్తి ఉం...
నేటి సాంకేతిక య...
తమ సంపాదనలో...
వారిని పట్టించుకో...
ఎందరో ఉంటున్నా...
అనాధ, నిరాధార...
వృద్ధులను ఆదుకో...
సంకల్పంతో ఆశ్ర...
కట్టించాను. నేను ...
కాలం సేవా కార్య...
చేయడమే లక్ష్యం. ...
అనాధ వృద్ధులుం...
9177686797,
9705867767 న...
సంప్రదించగల...
– చంద్రశేఖర్...
వ్యవస్థా...


వృద్ధులకు వడ్డిస్తున్న షహనాజ్‌బేగం

పండుటాకులకు ఆధారం..

లెనిటీ శరణాలయం

దాతల చేయూతతో ఆశ్రమం నిర్వహణ

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ చేయూత లేకపోయినా 13ఏళ్లుగా పండుటాకులను చేరదీసి అక్కున చేర్చుకుంది అచ్చంపేట మండలం బొల్గట్‌పల్లి స్టేజీ సమీపంలోని లెనిటీ ఫౌండేషన్ వృద్ధాశ్రమం. దాతల సహకారంతో అనాధ వృద్ధులకు అండగా నిలిచింది. పదిమంది అనాధ వృద్ధులకు ఆసరాగా నిలుస్తోంది. అచ్చంపేటకు చెందిన ఎంఏ ఖదీర్, షహనాజ్‌భేగం పూర్తి వసతులతో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు చేయూతనందిస్తున్నారు. అచ్చంపేట పాతబస్తీకి చెందిన ఖదీర్ బతుకు దెరువు కోసం 1993లో హైదరాబాద్ వలస వెళ్లి చిన్న డబ్బా పెట్టుకుని చేతి గడియారాల రిపేరు చేసేవారు. ఒక రోజు చెత్తకుండీ వద్ద తిని పడేసిన విస్తరాకుల్లోని ఎంగిలి మెతుకులను ఇద్దరు వృద్ధ దంపతులు తినటాన్ని చూసి చలించిపోయాడు ఖదీర్. ఆ సంఘటననే ఖదీర్‌ను సమాజసేవ వైపు మళ్లించింది.

2005లో ఏర్పాటు

పట్టణంలో కిరాయికి ఓ ఇళ్లను తీసుకుని 2005లో లెనిటీ ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా అనాధ వృద్ధాశ్రమాన్ని నెలకొల్పాడు. స్థానికంగా అచ్చంపేటలోనే ఉంటూ గడియారాల రిపేర్ చేస్తూ సంపాదించిన సొమ్ములో కొంత ఆశ్రమ నిర్వహణ కోసం వెచ్చిస్తూ దాతల సహకారంతో పది మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించాడు. ఖదీర్ భార్య షహనాజ్‌భేగం సహకారంతో వృద్ధులను ఆదుకుంటున్నాడు. ఆశ్రమం శాశ్వతంగా ఉండేందుకు బొల్గట్‌పల్లి స్టేజీ సమీపంలో దాత ఇచ్చిన భూమిలో కొంత భాగం ఆశ్రమాన్ని నిర్మించాడు. మరికొంత భాగం ఫిల్లర్ల వరకు పరిమితమైంది. వినోదం కోసం టీవీ, ఉదయం టీ, టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. వారానికోసారి కోడిగుడ్డును అందిస్తున్నారు.

సంతోషంగా ఉన్నా..



ఆశ్రమంలో అన్ని వసతులు ఉన్నాయి. నిత్యం కడుపునిండా భోజనం అందిస్తున్నారు. సంతోషంగా ఉన్నా. కుటుంబ సభ్యులు కూడా గుర్తుకు రావడం లేదు. ఎలాంటి లోటు లేకుండా ఖదీర్ చూసుకుంటున్నాడు.
– మండరి బాలయ్య, చౌటపల్లి,అచ్చంపేట

ప్రభుత్వం సాయంచేయాలి



వృద్ధుల సంతోషమే తృప్తిని ఇస్తోంది. ప్రభుత్వం సాయం చేయాలి. దాతల సహకారంతో ఆశ్రమాన్ని నడుపుతున్నా. నడింపల్లికి చెందిన దాత రాఘవరెడ్డి 10గుంటల భూమిని ఉచితంగా ఇచ్చారు. అమ్రాబాద్ బాల్యమిత్రుల సహకారంతో భవన నిర్మాణం కొంత మేరకు చేపట్టాం. దాతలు సహకరిస్తే మిగతా భాగం నిర్మించి వృద్ధులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తా. – ఎంఏ ఖదీర్, సంస్థ వ్యవస్థాపకుడు



జడ్చర్ల ...
సంతా...
అం...
దర...
జ...
1...
రు...
కే...


ఆశ్రమంలో వృద్ధులు

అభాగ్యులకు అండగా..

ప్రశాంతి నిలయం

కందనూలు: జీవనయానంలో చివరి మజిలీకి చేరి అలిసిపోయిన వారు రకరకాల కారణాలతో వృద్ధాశ్రమానికి చేరారు. అలుపనేది లేకుండా ఉరికిన ఆ అడుగులకు ఇప్పుడు ఉపశమనం అందించాల్సిన కుటుంబసభ్యులు వారిని కాదనుకున్నారు. కన్నావారినే భారం అనుకున్న బిడ్డలను నిందించలేక కాలంతో పరిగెత్తలేక ఏదో అద్భుతం జరగకపోతుందా తమను అక్కున చేర్చుకునే తమ వారు తిరిగి రాకపోతారా అంటూ పండుటాకులు తహతహలాడుతున్నాయి. అలాంటి వృద్ధులను చేరదీసింది ప్రశాంత నిలయం. సుమారు రెండు దశాబ్దాలుగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం శివారులో మిషనరీ సంస్థ 1994మార్చిలో ఆశ్రమం ప్రారంభించారు.

ప్రశాంతి నిలయం ప్రస్థానం

1994లో పూణేకు చెందిన గార్లో భోన్‌విన్ అనే క్రిష్టియన్ మతస్తుడు వట్టెం సమీపంలో ఈ వృద్ధాశ్రమాన్ని నిర్మించి ప్రశాంత నిలయంగా పేరు పెట్టాడు. మొదట్లో ఇద్దరు వృద్ధులతో ప్రారంభమైన ఆశ్రమం ప్రస్తుతం 34మంది, ముగ్గురు సిబ్బందితో నడుస్తోంది. గార్లో భోన్‌విన్ 1994 డిసెంబర్ 27న మరణించడంతో పూణేకు చెందిన


ఆశ్రమంలో భ...

స్వచ్ఛంద స...
స్వీకరించింది...
కర వాతావ...
నిత్యం మూ...
అందిస్తున్నా...
ఉచిత వైద్యం...
వైద్య పరీక్షల...

...ంలోనే

...తనివ్వడం
...టుంది.
...ుగంలో
...ో పడి కన్న
...లేని వారు
...్నరు.
...ణకు గురైన
...ోవాలనే
...మం
...ఉన్నంత
...క్రమాలు
... ఎక్కడైనా
...టే

...ంబర్లకు
...రు.
..., వృద్ధాశ్రమ
...పకుడు,కోస్గి



దత్తాత్రేయ సేవాసదన్‌లో సేదతీరుతున్న వృద్ధులు

◆ దత్తాత్రేయ సేవాసదన్

అనాథ వృద్ధులకు అండగా రవీందర్‌రెడ్డి

ఖిల్లాఘనపురం(వనపర్తి): మండల పరిధిలోని సోళీపురం గ్రామానికి చెందిన తీనేటి రవీందర్‌రెడ్డి 15ఏళ్ల క్రితం గోపాల్‌పేట మండలం చెన్నూరుకు చెందిన రమణమ్మ అనే వృద్ధురాలిని ఎవరూ పట్టించు కోకపోవడంతో సోళీపురం గ్రామానికి వచ్చింది. అక్కడకూడా ఎవరూ పట్టించుకోక పోవడంతో రోడ్లపై దిక్కులేకుండా ఉండ డంతో చలించిన రవీందర్‌రెడ్డి ఓ వృద్ధాశ్రమానికి పంపించాడు. అక్కడివారు ఆశ్రమంలో చేర్చుకోకపోవ డంతో ఆవేదనతో ఆయన తానే ఎందుకు చేరదీయకూడ దని నిర్ణయించుకున్నాడు. అలా రమణమ్మతో మొదలైన ఆశ్రమం 25మంది వరకు చేరింది. అనాథల సంఖ్య ఏటా పెరగడంతో వారికి ఇబ్బందులు రాకూడదని రూ.35లక్షలతో తన వ్యవసాయ భూమిలో దత్తా త్రేయ సేవాసదన్ పేరుతో పక్కాభ వనం కట్టించాడు. ప్రస్తుతం ఈ ఆశ్ర మంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూ లలనుంచి వచ్చిన 20మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు.

ప్రభుత్వం సహకరించాలి



అనాథవృద్ధులను ఆదు కోవాలనే ఉద్దేశంతో ఆశ్రమాన్ని నడుపుతు న్నాను. ప్రతి నెల నిర్వ హణ ఖర్చు రూ.30వేల వరకు వస్తుంది. ఇప్పటివరకు ఎవరి సాయంలేకుండా నిర్వహించాను. ప్రభు త్వం, దాతలు సహకారం అందిస్తే మరిన్ని సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నా.

– రవీందర్‌రెడ్డి, నిర్వాహకులు, సోళీపురం

కొడుకులు పట్టించుకోవడం లేదు



నాకు ఇద్దరు కొడు కులు. పట్టించు కోవడంలేదు. రెండేళ్లుగా ఈ ఆశ్రమంలోనే ఉంటున్నా. రవి సారూ మంచిగా చూసుకుం టున్నాడు. ఏ కష్టాలు లేవు. – రాంరెడ్డి, బీరెల్లి, గద్వాల జిల్లా



...టౌన్: కన్నకొడుకు కాదంటే ఒకరు, అసలు ...నమే లేక దిక్కులేకుండా ఉన్న వారు ఇంకొందరు, ...రూ ఉన్నా ఎవరు పట్టించుకోకపోవటంతో మరికొం ...ు దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి ఆశ్రయమిస్తుంది ...డ్చర్ల వయో వృద్ధుల సేవాకేంద్రం. 1999 ఆగస్టులో ...బాదం శ్రీనివాసులు ప్రారంభించిన సేవాకేంద్రం 18ఏళ్లుగా 168మందికి ఆశ్రయం కల్పించింది. ...ఆయన హఠాన్మరణం పొందడంతో తండ్రి ఆశయా ...న్ని కొనసాగించేందుకు 16ఏళ్లుగా తనయుడు బాదం ...సంజీవ్ కేంద్రం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ...కేంద్రంలో 17మంది ఆశ్రయం పొందుతుండగా ...3మంది మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. ...రల్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఈ ...ంద్రం నిర్వహిస్తున్నారు. కేంద్రంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా ప్రాంతాలనుంచి వచ్చిన వారు ఆశ్రయం పొందుతు న్నారు. కేంద్రంలో 20మంది ఆశ్రయం పొందేందుకు కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే నిధులు సకాలంలో రాకపోయినప్ప టికీ వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహకులు చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం రెండు పర్యాయాలు టీస్నాక్స్, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు సమకూర్చటంతోపాటు పండగలకు మాంసాహారం అందిస్తున్నారు. ప్రతినెల రెండు పర్యా యాలు వైద్యచికిత్సలు, అవసరమైన మాత్రలు అందజేస్తుంటారు.

జడ్చర్ల వయో వృద్ధుల సేవాకేంద్రం

- ♦ 18ఏళ్లుగా 168మందికి ఆశ్రయం
- ♦ తండ్రి ఆశయం కోసం తనయుడు



కాలక్షేపం కోసం బారకట్ట ఆడుతున్న వృద్ధులు

మలిసంధ్యలో .. ...మున్నామని!

నేడు వయో వృద్ధుల దినోత్సవం



...ోజనం చేస్తున్న వృద్ధులు

...ంస్థ ఆశ్రమబాధ్యతలు ...ు. ఆశ్రమాన్ని ఆహ్లాద ...రణంలో నిర్వహిస్తూ ...డు పూటలా భోజనం ...రు. వారంలో ఒకరోజు ..., అవసరమయిన ...ు చేయిస్తారు.

పట్టించుకోవడం లేదు



నవమాసాలు మోసి పెద్ద చేసిన పిల్లలు తల్లిదండ్రులను కాదనుకోవ టం మరీ దారుణం. మాది కొల్లా పూర్ పట్టణం. నాకు ఇద్దరు కొడుకు లు, ఒక కూతురు ఉన్నా నా ఆలనా పాలనా వారు చూడటం లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. నా చిన్న కొడుకు వచ్చి ఆశ్రమంలో వదిలిపెట్టి వెళ్లాడు. ఇక్కడకు వచ్చి పదేళ్లవుతుంది.

– శేషమ్మ, ప్రశాంతి నిలయం

అర్థం చేసుకోవాలి



వయస్సు మీరే కొద్ది శరీరంలో శక్తి తగ్గుతుంది. వృద్ధులు సమా జంలో ఒక భాగం అన్న సంగతి మరువరాదు. చిన్నపిల్లలను దత్తత తీసుకున్నట్లుగానే పెద్దలను, నా అన్న వారు లేని వారిని దత్తత తీసుకునే మానవత్వం సమాజంలో రావాలి.

– విశ్వనాథం, వృద్ధుడు,(కోదాడ), ప్రశాంతి నిలయం

ఏ లోటు రానివ్వడం లేదు



నా అన్న వారు కాద నటంతో ఆశ్రమానికి చేరిన వారికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటున్నాం. వయస్సులో బాగా కష్టపడి ఉన్నాదంతా వారి సంతానానికే పెట్టి, ప్రస్తుతం వట్టి చేతులతో ఇక్కడికి వచ్చారు. వారికి అన్నీ తామే అన్నట్లుగా చూసుకుంటు న్నాం. వారి ఇంట్లో ఉండే విధం గా సౌకర్యాలు కల్పిస్తున్నాం.

– సిస్టర్ విజయ, ఆశ్రమ నిర్వహకురాలు

కొడుకులు, కోడళ్లు ఉన్నా..



సికింద్రాబాద్ అడ్డగుట్టలో ఇద్దరు కొడుకులు, కోడళ్లు ఉన్నారు. ఉన్న ఆస్తంతా లాక్కున్నారు. 99లో ఇక్కడ కేంద్రం పెడుతున్నారని తెలిసి వచ్చాను. అప్పటినుంచి ఇప్పటివరకు కేంద్రంలోనే ఉంటున్నా. ఇక్కడ ఉన్న నాలాంటి వాళ్లే నాకు ఆప్తులుగా మారిపోయారు.

– వెంకటలక్ష్మమ్మ, అడ్డగుట్ట, సికింద్రాబాద్

ఎవరూ లేకనే..



నాభర్త ఐదేళ్లకింద మరణించాడు. సొంతూరు చెన్నరావుపల్లిలో ఇల్లుండే అక్కడే ఉండేదాన్ని. చాతకాకుండ అయినందుకు నా తమ్ముడి కొడుకులు రెండేళ్ల క్రితం ఇక్కడికి తీసుకొచ్చి వదిలేసింద్రు. ఇక్కడ నాలాగే ఇంతమంది ఉన్నారు. నాకు పూర్తిగా చేతగాకుండా అయింది. ఆశ్రమంలో ఉండే వాళ్లు సాయం చేస్తున్నారు.

– రాంచంద్రమ్మ, చెన్నరావుపల్లి

కోడలు నెగ్గనీయలే



మాది షాబాద్ వద్ద సంకెపల్లిగూడెం. ఉన్న ఒక్క కొడుకుకు పెళ్లయ్యాక నా కోడలు ఇబ్బంది పెట్టింది. చేసేది లేక ఆరేడేళ్లుగా ఇక్కడికి వచ్చి ఉంటున్నా. పింఛను పైసలకోసం ఊరికెళ్తాను. పోయినపుడు కొడుకు, మనవళ్లు, మనవరాళ్లను చూసి వస్త. ఇక్కడ నాతోటి వారితో కాలక్షేపం బాగానే ఉంది.

– లలితమ్మ, సంకెపల్లిగూడెం

నాన్న ఆశయం కోసమే..



వృద్ధుల సేవాకేంద్రం నిర్వహించటం భారంగా ఉంది. అయినప్ప టికీ సమాజ సేవ చేయాలనే నాన్న ఆశయం కొనసాగించేందుకు కేంద్రం నడిపిస్తున్నా. ప్రభుత్వం నుంచి కేంద్రానికి నిర్వహణకోసం డబ్బులు రెండు మూడేళ్లకోమారు మాత్రమే వస్తాయి. అప్పటివరకు మా భాగస్వాములు వద్ద వడ్డీలేకుండా డబ్బులు తెచ్చి ఇబ్బందులు రాకుండా చూస్తున్నా.

– బాదం సంజీవ్‌కుమార్, సేవాకేంద్రం నిర్వహకులు

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర వ్యాప్తంగా మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లు
- మహబూబ్‌నగర్‌లో 4.15 లక్షల మందికి..
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

బాలానగర్: రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్య తెలంగాణగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిదిలోని హేమాజీపూర్ గ్రామంలో మీజిల్స్, రుబెల్లా(ఎంఆర్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన స్వయంగా టీకా వేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు 90 లక్షల మందిని గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో మహబూబ్‌నగర్ జిల్లాలోనే 4.15లక్షల మంది ఉన్నారని వివరించారు. ఇప్పటికే దేశంలోని ఆరు రాష్ట్రాల్లో వ్యాక్సినేషన్ పూర్తయిందని, మన రాష్ట్రంలో ఈనెల 17న ప్రారంభించామని చెప్పారు. 9 నెలల నుండి 15 ఏళ్ల లోపు వారికి ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు రూ.1100 విలువైన వ్యాక్సిన్‌ను ఉచితంగా వేస్తారని తెలిపారు. అవిటితనం, కంటి చూపు, దంత సంబంధిత వ్యాధులు దరిచేరకుండా 25 ఏళ్ల పాటు ఈ వ్యాక్సిన్ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్‌చంద్రారెడ్డి, పీహెచ్‌సీ వైద్యుడు సత్యనారాయణ, సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నమంత్రి లక్ష్మారెడ్డి

హేమాజీపూర్‌లో అంటువ్యాధులు

- 70 నుంచి 80 మంది వరకు అస్వస్థత
- మరుగుదొడ్ల గుంతల్లో నిలిచిన నీరే కారణం
- బిల్లులు చెల్లించకపోవడంతో పూర్తికాని నిర్మాణాలు
- సందర్శించిన మంత్రి లక్ష్మారెడ్డి
- డీఎంహెచ్ఓ ఆధ్వర్యాన వైద్యశిబిరం


గ్రామం మధ్యలో నిలిచిన మురుగు నీరు


అసంపూర్తిగా వదిలివేసిన మరుగుదొడ్ల గుంతలు

బాలానగర్(జడ్చర్ల): బాలానగర్ మండల పరిధిలోని హేమాజీపూర్ గ్రామంలో అంటువ్యాధుల కారణంగా 70 నుండి 80 మంది గ్రామస్తులు అనారోగ్యం పాలయ్యారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు అసంపూర్తిగా ఉండడంతో ఆ గుంతల్లో నిలిచిన నీటి కారణంగా దోమలు, ఈగలు ప్రబలడం వ్యాధుల వ్యాప్తిగా కారణంగా చెబుతున్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణాలను వదిలివేయడంతో ఆ గుంతల్లో నీరు చేరి ప్రజలు వ్యాధులు బారిన పడ్డారు. ఈ విషయం తెలియడంతో డీఎంహెచ్ఓ హరీష్‌చంద్రారెడ్డి ఆధ్వర్యాన గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. అలాగే, ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి హేమాజీపూర్‌కు వచ్చిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి పలువురి స్వయంగా పరీక్షించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, త్వరితగతిన మరుగుదొడ్ల బిల్లులు చెల్లించేవిధంగా చర్యలు చేపట్టాలని ఎంపిడిఓను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు సత్యనారాయణ, సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, ఎంపీపీ భాగ్యమ్మ, టీఆర్ఎస్ నాయకులు వెంకటాచారి, వాల్యానాయక్ పాల్గొన్నారు.


బిల్లులు ఇప్పటి వరకు చెల్లించలేదు..



రాష్ట్ర పంచాయితీ కార్యదర్శి అనితా రాంచంద్రన్ గ్రామంలో ఇంకుడు గుంతలను ప్రారంభించగా అందరూ ముందుకొచ్చారు. మా సర్పంచ్ మురళీధర్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం చేయగా అందరూ ఇంకుడు గుంతలను, మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకున్నారు. కానీ నేటికి చాలా మందికి బిల్లులు రాలేదు. దీంతో పలువురు నిర్మాణాలు మధ్యలో వదిలివేయగా ఈ పరిస్థితి ఎదురైంది.

– రమేష్, ఉప సర్పంచ్

పరిస్థితి అదుపులోనే ఉంది..



పది రోజుల క్రితమే ఇక్కడ క్యాంపు ఏర్పాటు చేసి దాదాపు 70 మందిని పరీక్షించాం. అప్పట్లో రక్తనమూనాలు స్వీకరించగా అందరి రిపోర్టులు సాధారణమేనని వచ్చాయి. ఎవరూ ఆందోళనకు గురికావొద్దు. లింగారం గ్రామంలో ఐదుగురు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించాం. ఇప్పుడు గ్రామాల్లో పరిస్థితి అదుపులోనే ఉంది

– డాక్టర్ హరీష్‌చంద్రారెడ్డి, డీఎంహెచ్ఓ, మహబూబ్‌నగర్

నేడు జిల్లాకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

గోపాల్‌పేట(వనపర్తి): జిల్లాకు తెలంగాణ రాష్ట్ర గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రానున్నట్లు స్వేరోస్ ఇంటర్నేషనల్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు సి.కిరణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆయన రేవల్లి మండలం నాగపూర్‌లో విజ్ఞాన మందిరాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

అక్కడి నుంచి చెన్నారం, గోపాల్‌పేట మండలంలోని పొల్కెపహడ్, తాడిపర్తి, చెన్నూరు, నర్సింగాయపల్లి గ్రామాల్లో విజ్ఞాన మందిరాలను ప్రారంభిస్తారు. అదే విధంగా బుద్దారం గండిలో ఉన్న గురుకుల బాలికల పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2–5 గంటల వరకు నాగవరంలోని ఇందుగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో 'జ్ఞానసమాజ నిర్మాణం.. స్వేరోస్ బాధ్యతలు' అనే అంశంపై జిల్లా స్థాయి సెమినార్ జరుగుతుందని, ఇందులో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని హాజరవుతున్నట్లు చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెంట పర్వతారోహణం చేసిన విద్యార్థినులు వస్తారని తెలిపారు.

'రోహిత్‌ది ఆత్మహత్య కాదు'

నాగర్‌కర్నూల్ క్రైం: హెచ్‌సీయూ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేములది ఆత్మహత్య కాదని, కేంద్ర ప్రభుత్వ హత్యేనని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ, జిల్లా అధ్యక్షుడు అశోక్ పేర్కొన్నారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. హెచ్‌సీయూ వీసీ అప్పారావు, కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, బండారు దత్తాత్రేయ, ఏబీవీపీ నాయకులు సునీల్‌కుమార్‌ను శిక్ష నుంచి తప్పించేందుకు రోహిత్ మృతి విషయంలో తప్పుడు నివేదికలు వెల్లడిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో వేధింపులను అరికట్టాల్సిందిపోయి విద్యార్థులపై దాడులు చేయించడం గర్హనీయమన్నారు. విద్యార్థుల అభిప్రాయాలు తీసుకోకుండా నివేదిక ఇవ్వడం సరికాదని తెలిపారు. సమావేశంలో మల్లేష్, కుర్మయ్య, శివ, భరత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'సెర్ప్' ఉద్యోగుల ఆందోళన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న సెర్ప్ ఉద్యోగులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల సమాఖ్యలో పని చేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్న ధర్నా శనివారం మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ధర్మాలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఫరూక్ మాట్లాడుతూ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రూ.18,500 వేతనం, రెగ్యులర్ ఉద్యోగుల వలే తమకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సంధ్య, మహేష్, కవిత, శంకన్న, రాజు, రాజేశ్వరి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం పని చేయాల్సిందే..

- జిల్లా జనరల్ ఆస్పత్రి, మెడికల్ కళాశాలను సందర్శించిన డీఎంఈ రమేష్‌రెడ్డి
- విధులకు గైర్హాజరైన వారిపై చర్యలకు ఆదేశం


మెడికల్ కళాశాలలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డీఎంఈ రమేష్‌రెడ్డి

పాలమూరు: మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ఆస్పత్రితో పాటు పాలమూరు మెడికల్ కళాశాల వైద్యులు, సిబ్బంది నిబంధనల ప్రకారం నడుచుకోవాలనిడీఎంఈ రమేష్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రితో పాటు పాలమూరు మెడికల్ కళాశాలను డీఎంఈ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ ఆస్పత్రికి వచ్చిన డీఎంఈ రమేష్‌రెడ్డి వైద్యుల హాజరు పట్టికను పరిశీలించగా.. కొన్ని రోజులుగా విధులకు హాజరు కాకుండా దీర్ఘకాలిక సెలవులో ఉన్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని సూపరిటెండెంట్‌ను ఆదేశించారు. జనరల్ ఆస్పత్రిలో ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేయడంతో పాటు అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ ఏడాది ఎస్ఆర్‌లకు డిప్యూటేషన్ ఇవ్వడం లేదన్న విషయాన్ని గ్రహించి ఎస్ఆర్‌లు అవసరమైన సేవలందించాలని ఆదేశించారు. పాలమూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కొన్ని రోజులుగా సెలవులో ఉన్నందున, త్వరలోనే నూతన ప్రిన్సిపాల్‌ను నియమిస్తామని పేర్కొన్నారు. ఇంకా ఔట్ సోర్సింగ్ సిబ్బంది త్వరలోనే జీతాలు విడుదల చేస్తామన్నారు. అనంతరం ఆయన జనరల్ ఆస్పత్రిలోని ఐసీయూ, ఎన్ఆర్‌సీ, ఎస్ఎన్‌సీయూ, లెబర్ రూంను పరిశీలించారు. ఇంకా పాలమూరు మెడికల్ కళాశాలలో అనాటమీ, బయోకెమిస్ట్రీ, ఫిజియాలజీ విభాగాలను పరిశీలించి వసతులపై ఆరా తీశారు. అలాగే,ఎదిర శివారులో నిర్మిస్తున్న పాలమూరు మెడికల్ కళాశాల భవన పనులను సూపరింటెండెంట్ డాక్టర్ రామకిషన్‌తో కలిసి డీఎంఈ పరిశీలించారు.

ఎమ్మెల్యే భేటీ

జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఉన్న వైద్యుల ఖాళీలు, ఇతర వసతులు, సౌకర్యాలపై స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ స్థానిక జెడ్పీలో డీఎంఈ రమేష్‌రెడ్డి, సూపరింటెండెంట్ రామకిషన్‌తో సమావేశమై చర్చించారు. ఈక్రమంలో జనరల్ ఆస్పత్రిలో ఖాళీలు భర్తీ చేయాలని ఎమ్మెల్యే డీఎంఈ దృష్టికి తీసుకువెళ్లారు.



పాఠకులతో మాట్లాడుతున్న శ్రీధర్

గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాం

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లాలో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని గ్రంథాలయ సంస్థల రాష్ట్ర చైర్మన్ శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న జిల్లా గ్రంథాలయాల్లో అన్నిరకాల పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి గ్రంథాలయ సంస్థకు రూ.కోటి 30లక్షల పన్నులు రావాల్సి ఉందని, ఇందులో ఇప్పటివరకు రూ.కోటి 6లక్షలు వసూలు చేసినట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతన భవనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతోపాటు వనపర్తి, గద్వాలలో కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో పాఠకులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో రూ.52లక్షల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి గ్రంథాల సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

- అభివృద్ధిపై చర్చించాల్సిన బాధ్యత అందరిది
- దేశంలో గుజరాత్ తర్వాత అభివృద్ధిలో తెలంగాణ
- ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్: రాష్ట్రంలో ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. శనివారం బాదేపల్లిలోని సూపర్ ఫంక్షన్‌హాల్‌లో జడ్చర్ల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఫొటోగ్రాఫర్లది ఎంతో కీలకమని, పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా ఫొటోల ద్వారానే చూసే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసం ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక ప్యాకేజ్, బ్యాంకుల ద్వారా రుణాలు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరూ చర్చించాల్సిన అవసరంఉందన్నారు. ఎవరు ఏం చేస్తున్నారనే విషయంపై అవగాహన కలిగి ఉండటంతోపాటు, మంచిని పలువురికి చెప్పాలన్నారు.

అభివృద్ధి పథంలో తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం, దేశంలో గుజరాత్ రాష్ట్రం తరువాత అంతటి అభివృద్ధి చెందిందని అన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం నెం.1గా నిలుస్తుందన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకునేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని, మనప్రాంతవాసులే అడ్డుకోవడం తగదని అన్నారు. జడ్చర్ల ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు కొందరు అడ్డుపుల్ల వేస్తున్నారని, అయినా రైతులు వారి మాటలు వినే స్థితిలో లేరన్నారు. కేఎల్‌ఐ ప్రాజెక్టులో ఆవంచలో ఉన్న తన మికోల్పోతే ఎకరాకు కేవలం రూ.90వేలు మాత్రమే ఇచ్చారని, అపుడు మార్కెట్ ధర రూ.3లక్షలు ఉండిందన్నారు. మరి ఈ నాయకులు అప్పుడెందుకు అడ్డుచెప్పలేదన్నారు. సమావేశంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జడ్చర్ల అధ్యక్షులు శ్రీధర్, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు బి.శివకుమార్, ఎంపీపీ లక్ష్మీశంకర్, జెడ్పీటీసీ జయప్రద, కో ఆప్షన్ ఇంతియాజ్, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సుమన్, విక్రంగౌడ్‌తోపాటు నాగరాజు, సూరి, శ్రీనివాసులు, చంద్రమౌళి, రవి, కోడ్గల్ యాదయ్య పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం ఇస్తాం

- సంక్షేమ భవనానికి రూ.10లక్షలు మంజూరు చేస్తా
- మంత్రి జూపల్లి కృష్ణారావు



సీనియర్ ఫొటోగ్రాఫర్‌ను సన్మానిస్తున్న మంత్రి కృష్ణారావు

కందనూలు: ఫొటోగ్రాఫర్ల అభివృద్ధికి కృషి చేస్తానని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక లహరి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం పట్టణంలో నిర్మించబోయే సంక్షేమ భవనానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10లక్షలు ఇస్తానని ప్రకటించారు. హెల్త్ కార్డులు, కార్పొరేషన్ల రుణాలు వచ్చేవిధంగా కృషి చేస్తానని భరోసానిచ్చారు. డబుల్ బెడ్రూంల విషయంలో ఏటా ఫొటోగ్రాఫర్ల కుటుంబాలకు తగిన ప్రాధాన్యం ఇచ్చేలా సీఎం కేసీఆర్‌తో చర్చిస్తానని హామీ ఇచ్చారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన 6మాసాల్లోనే కోతలు లేని విద్యుత్‌ను 24గంటలు అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. దీనివల్ల ఎక్కువగా లబ్ధిపొందే వారు ఫొటో, వీడియోగ్రాఫర్లేనని అన్నారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు సీనియర్ ఫొటోగ్రాఫర్లకు సన్మానం చేశారు. ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో, అన్ని మండలాల ఫొటోగ్రాఫర్లతో కలిసి బస్టాండ్ నుంచి లహరీ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జెడ్పీటీసీ కొండా మణెమ్మ, ఎంపీపీ బండి శాంతమ్మ, జిల్లా ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి జయంత్‌రెడ్డి, నేతాజీ, మల్లేష్, షఫి, కట్టా శ్రీనివాసులు, వెంకటేష్, వీరేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

‘అధికార పార్టీ తీరు మార్చుకోవాలి’



నవాబుపేటలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి

నవాబుపేట(జడ్చర్ల): అధికార పార్టీ నాయకులు బీజేపీ నాయకులపై భౌతికదాడులు చేయటం భావ్యంకాదని, ఇలాంటి చర్యలు మానుకోకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని రేకులచౌడాపూర్‌లో మిషన్ భగీరథ పనుల విషయంలో గ్రామస్తులందరూ మాట్లాడుతుండగా ఉద్దేశ పూర్వకంగా గ్రామ సర్పంచ్ భర్త వెంకటయ్య, అతని సోదరులు బీజేపీ మండల అధ్యక్షుడు బాలస్వామిపై దాడి చేశారని అన్నారు. గతంలో గ్రామాభివృద్ధి విషయంలో అధికారులకు ఫిర్యాదు చేశారన్ననెపంతో దాడికి పాల్పడ్డారని చెప్పారు. ప్రతిపక్షాలకు ఎలాంటి స్వేచ్ఛలేకుండా దాడులకు దిగటం అధికార పార్టీ అధికార దాహానికి నిదర్శనమని అన్నారు. పోలీసులు ఈ విషయంలో స్పందించి చర్యలు తీసుకోకపోతే తాము ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నవాబుపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐతో మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా నాయకులు రెడ్డి, బాలస్వామి నర్సింహ, యాదయ్య, సత్యం, నర్సింహులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా అభివృద్ధి చేస్తా

- వచ్చే ఏడాది నుంచి ప్రతి ఇంటికీ తాగునీరు
- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



టంకరలో పశువైద్యకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

హన్వాడ: కులమతాలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టంకర, కొత్తపేట గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. అనంతరం మాట్లాడారు. ప్రతి గ్రామంలో వచ్చే ఏడాది నుంచి మిషన్‌భగీరథ పథకం కింద ప్రతీ ఇంటికి నల్లా ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. అదేవిధంగా పాలమూరు ఎత్తిపోతల పథకం కింద గ్రావిటీల ద్వారా ప్రతి చెరువులో నీటిని నింపి సాగుకు అందిస్తామన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కొత్తపేటలో రూ.5లక్షల వ్యయంతో గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా టంకరలో సీసీదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. దీంతో పాటు గ్రామంలో నూతనంగా పశువైద్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ నటరాజు, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్ యాదయ్యయాదవ్, ఆయాగ్రామాల సర్పంచ్‌లు యశోధ, తిర్పతమ్మ, నాయకులు పెంట్యానాయక్, హరిశ్చందర్‌నాయక్, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆయుష్ సమావేశాన్ని జయప్రదం చేయండి

మన్ననూర్: తెలంగాణ రాష్ట్రంలోని ఆయుష్‌లో (ఆయుర్వేద ఆస్పత్రులు) నెలకొన్న సమస్యలపై చర్చించుకునేందుకు ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన సమావేశానికి ఆయుష్ నాయకులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆయుష్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి జాన్సన్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. శాఖలో సమస్యలు, పరిష్కారానికి తీసుకోవాల్సిన విధి విధానాలను సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పాల్గొనాలని కోరారు.

‘పాలమూరు’లో అవినీతిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ‘నాగం’

సాక్షి, మహబూబ్‌నగర్: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో అవినీతి ఏరులై పారుతోందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటి వరకు రూ.2,500 కోట్ల మేర అవినీతి జరిగిందన్నారు. ప్రాజెక్టులో చోటు చేసుకుంటున్న అవకతవకలపై కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు లేఖ రాసినట్లు ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో శనివారం నాగం జనార్దన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన రెండు నెలలకే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కోసం ప్రభుత్వం 2016 జూన్ 10న రూ.35వేల కోట్లకు పరిపాలన అనుమతులు ఇచ్చిందన్నారు. ఇందులో ఒక్కో మోటారు, పంపు సెట్టుకు రూ.118 కోట్లుగా నిర్ణయించగా, ఆ తర్వాత రూ.179 కోట్లకు పెంచేశారన్నారు. దీని వల్ల ఒక్కో పంపుపై రూ.61 కోట్లు అంచనాలు పెరిగి ప్రభుత్వ ఖజానాకు రూ.2,500 కోట్ల నష్టం జరగనుందన్నారు. వీటిపై సీఎం కేసీఆర్‌కు ఈ ఏడాది మే 26న, జూలై 31న మరోసారి లేఖ రాసినా స్పందించకపోవడంతో కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు లేఖ రాశానని తెలిపారు. కాగా, తాను చేసే ఆరోపణల్లో ఏమాత్రం తప్పున్నా తనపై పోలీసు కేసు పెట్టి జైలుకు తరలించవచ్చని నాగం తెలిపారు.

ప్రశ్నించే హక్కే లేదా?

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని నాగం విమర్శించారు. ఎవరినైనా ప్రశ్నించాలంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పూర్తిగా పోలీస్ యాక్టు–30 నడుస్తోందని దుయ్యబట్టారు. అంతేకాదు మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పులమయంగా మార్చారన్నారు. ఇప్పటికే రూ.70వేల కోట్లు అప్పులు చేశారన్నారు. సీఎం కేసీఆర్ వ్యవహారం చూస్తుంటే.. బంగారు తెలంగాణ కాదు కదా.. బిచ్చగాళ్ల తెలంగాణలా మార్చేలా ఉన్నారని నాగం విమర్శించారు.



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: జయ జానకి నాయక
రామకృష్ణ: నేనే రాజు నేనే మంత్రి
రమణ: లై

ఆట అవార్డుకు ఉపాధ్యాయుల ఎంపిక

తెలకపల్లి: మండల పరిధిలోని జెడ్పీహెచ్‌ఎస్ తెలుగు ఉపాధ్యాయులు ఆట(ఏటీఏ) అవార్డులకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి తెలిపారు. తెలుగు పండిట్‌లు బి.సురేందర్, కె.అరుణ ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో జరిగే ఆట అవార్డ్ టీచర్స్ అసోసియేషన్‌కు ఎంపికైనట్లు తెలిపారు. మార్చి 2017న జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తెలుగు సబ్జెక్టుల్లో నలుగురు విద్యార్థులు 10జీపీఏ సాధించినందుకు, తెలుగు సబ్జెక్టులో వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. అక్టోబర్ 8న భద్రాచలంలో జరిగే కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. మరెన్నో అవార్డులు అందుకోవాలని హెచ్‌ఎం అభినందించి సన్మానించారు.

Zone Guide

23న మందకృష్ణ మాదిక రాక

నాగర్‌కర్నూల్: జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో 23న ఏర్పాటు చేయనున్న ఎమ్మార్పీస్, అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు మస్తాన్, విజయ్ తెలిపారు. ఉదయం 11గంటలకు ఈ సమావేశం జరుగుతుందని ఎమ్మార్పీస్, అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని తెలిపారు.

ముమ్మరంగా రుబెల్లా టీకాలు



మంతటిలో వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న సర్పంచ్ రాధ

తెలకపల్లి: మండలంలో శనివారం రుబెల్లా టీకాల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. సీపీఎస్ పాఠశాల, శాంతినికేతన్, కేకేరెడ్డి తదితర పాఠశాలల్లో వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎం వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు శ్రీలత, లక్ష్మి, సువర్ణ, స్వప్న, మంగమ్మ, తదితరులు విద్యార్థులకు టీకాలు వేశారు. సీపీఎస్ పాఠశాలలో 44మంది విద్యార్థులకు టీకాలు వేశామన్నారు. డాక్టర్ అరవింద్, జగన్, లీలావతి, హెచ్‌ఎం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా టీకాల పంపిణీ

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల పరిధిలోని పెద్దాపూర్, మంతటి, పుల్జాల, మల్కాపూర్, నల్లవల్లి తదితర గ్రామాల పాఠశాలల్లో 15ఏళ్ల చిన్నారులకు శనివారం తట్టు, రుబెల్లా టీకా వేశారు. మంతటిలో సర్పంచ్ రాధ, పెద్దాపూర్‌లో నాగమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషిచేశారు.


రోగులకు పండ్లు పంపిణీ

తెలకపల్లి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్లు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసంఘం మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. అధునాతన కెమెరాలతో అద్భుతమైన ఫొటోలు తీసి సమాజానికి అందించాలని, ప్రతి ఫొటోగ్రాఫర్ గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లు తిరుపతిరెడ్డి, రామకృష్ణ, జనార్దన్‌రెడ్డిని శాలువాలతో జూనియర్ ఫొటోగ్రాఫర్లు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామకృష్ణ, శంకర్‌రెడ్డి, కోశాధికారిగా వెంకటేష్, జనార్దన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజు, బాలు, మహేష్, చరణ్, విష్ణు పాల్గొన్నారు.

వర్షం కోసం భజనలు

తిమ్మాజిపేట: వర్షం కురవాలని శనివారం మండలకేంద్రానికి చెందిన భక్తులు భజనలు చేశారు. తిమాజిపేట శివాంజనేయ స్వామి ఆలయం నుంచి 3కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నయ్య గుట్టపైకి భజనలు చేసుకుంటూ కాలినడకన వెళ్లి చెన్నకేశవస్వామికి పూజలు చేశారు. వర్షం పడాలని అక్కడి బండలపై బెల్లం పానకం పోశారు. సాయంత్రం వరకు భజనలు చేసి హారతి ఇచ్చారు. కార్యక్రమంలో రాము భజన బృందం పాల్గొంది.

ఆకట్టుకున్న విద్యార్థుల కళాప్రదర్శన



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

తెలకపల్లి: మండల కేంద్రంలోని సీఎల్‌ఆర్ విద్యా సంస్థల విద్యార్థులు కన్యకపరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు వెల్‌కమ్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు లక్ష్మారెడ్డి, నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని సూచించారు. కళాశాల నిర్వాహకులు ప్రకాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రయ్య, బాబయ్య పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: నేషనల్ అన్వేషిక ఎగ్జామ్ స్క్రీనింగ్ టెస్ట్–2017 పరీక్షను శనివారం మధ్యాహ్నం 2గంటలకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ప్రొజెక్టర్ ద్వారా వీడియోలను చూస్తూ విద్యార్థులు తగిన సమయంలో పరీక్షలు రాశారు. ఆయా పాఠశాలలకు చెందిన మొత్తం 150మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష విధానాన్ని జిల్లా సైన్స్ అధికారి ఎ.కృష్ణారెడ్డి వివరించారు. ప్రొజెక్టర్ ద్వారా వీడియోలను చూపించే బాధ్యతను జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ టి.రాజశేఖర్‌రావు చేపట్టారు. జీహెచ్‌ఎం జి.రమేష్ పరీక్ష నిర్వహణాధికారిగా వ్యవహరించారు.

ఉత్సవాల్లో విఘాతం కలిగిస్తే చర్యలు



సమావేశంలో మాట్లడుతున్న ఎస్ఐ గురుస్వామి

తిమ్మాజిపేట: వినాయక చవితి ఉత్సవాలను శాంతయుతంగా నిర్వహించాలని ఎస్ఐ గురుస్వామి సూచించారు. శనివారం మండల కేంద్రంలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో ఎస్ఐ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో వినాయక ఉత్సవాలను శాంతియుత వాతవరణంలో నిర్వహించుకునే విధంగా ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని సూచించారు. ప్రతి మండపానికి పోలీసులతో పర్మిషన్ తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

తెలకపల్లి: వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై కనకయ్య అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సర్పంచ్, ఎంపీటీసీలు, యువతకు శాంతి సమావేశం నిర్వహించారు. 25న వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఏయే గ్రామాలలో ఎన్ని సంఘాల ద్వారా మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు.

వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

తాడూరు: వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండలంలోని యాదిరెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ రేణయ్య కథనం మేరకు యాదిరెడ్డిపల్లికి చెందిన మేకల భగవంత్ 20రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, గ్రామాలు వెతికినా ఎక్కడా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

నాగర్‌కర్నూల్: పార్లమెంటు, అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్లాని జెడ్పీటీసీ మణెమ్మ అన్నారు. ఈ విషయమై మద్దతుగా శనివారం పలు కళాశాలలో విద్యార్థినులు, అధ్యాపకుల నుంచి సంతకాలు సేకరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదిస్తేనే మహిళలు అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతమ్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రకళ, పట్టణ అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓతో సంతకం సేకరిస్తున్న జెడ్పీటీసీ మణెమ్మ

ఢిల్లీ తరలివెళ్లిన సీపీఐ నేతలు



నాగర్‌కర్నూల్ క్రైం: సీఎం వైఖరికి నిరసనగా వామపక్ష పార్టీలు ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద శనివారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ సీపీఐ నేతలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 30ఏళ్లుగా ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌గా ఉండగా అది రద్దు చేసి ప్రజల గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అంతేకాక వాక్ స్వాతంత్ర్య హక్కుకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతోనే ధర్నాచౌక్ నిర్వహించామన్నారు. తరలివెళ్లి నేతల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్‌నర్సింహా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొమ్ము భరత్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవులుగౌడ్, వార్ల వెంకటయ్య, 50మందికిపైగా నేతలు తరలివెళ్లారు.

పరీక్ష కేంద్రాన్ని వినియోగించుకోవాలి

తెలకపల్లి: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న భూసార పరీక్ష కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ సందీప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం గౌరారంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్ష కేంద్రాన్ని సర్పంచ్ సాయిలీల, ఎంపీటీసీ కువలేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓ భార్గవ్, రైతులు రాజారెడ్డి, మల్లయ్య, బిక్కం తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవు పోస్టర్ విడుదల

నాగర్‌కర్నూల్: సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్న ఖిలాఫత్ దివస్ సామూహిక సెలవు పోస్టర్‌ను స్థానిక మండల వ్యవసాయ కార్యాలయ ఆవరణలో శనివారం సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు నీరంజన్ విడుదల చేశారు. ప్రధాన కార్యదర్శి భీమయ్య, కోశాధికారి రాధాకృష్ణ, ఏఓ కమల్‌కుమార్, మధుసూదన్, ఉపాధ్యక్షులు జయరాములు, రాజవర్ధన్, కార్యదర్శులు రాజశేఖర్, భాస్కర్‌గౌడ్, శ్రీనివాసులు, రాధిక, భరత్‌కుమార్ ఉన్నారు.

వర్షించిన రైతుల ఆశలు

తాడూరు: రెండురోజుల నుంచి జిల్లాలో కురుస్తున్న మోస్తరు వర్షాలకు పంటలు పచ్చగా మారి ఏపుగా కళకళలాడటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఓ మోస్తరుగా కురిసిన వర్షాలకు రైతులు విత్తనాలు విత్తుకున్నారు. మండలంలో అధికంగా పత్తిపంట సాగు చేశారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బదౌని
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతూహల
3) మానస కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు

27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిశ్రుడు 4) నాదముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్‌రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమట్ 2) చరమ
3) దద్రీక 4) అధివన

51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇట్నీషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్టీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబర స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18 d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25 d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728 c) 16728 d) 14728 e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12 d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620 d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March c) April d) January e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March b) March, April c) April, May d) January, February e) None of these



IBPS RRB Special
Quantitative Aptitude

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three c) Two d) Four e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
    a) 8 % b) 10% c) 15% d) 18% e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
    a) 2005 b) 2006 c) 2008 d) 2009 e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
    a) 150% b) 250% c) 450% d) 350% e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
    a) 32% b) 37% c) 42% d) 46% e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
    a) 400 b) 1600 c) 1800 d) 900 e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
    a) 7 : 8 b) 8 : 5 c) 5 : 8 d) 7 : 9 e) None of these


Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.


16. What is the number of students who like only milk?
    a) 204 b) 180 c) 193 d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
    a) 5 b) 8 c) 13 d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
    a) 221 b) 223 c) 227 d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
    a) 455 b) 465 c) 475 d) 485 e) 500
20. What is the number of students who like at least two drinks?
    a) 232 b) 234 c) 236 d) 238 e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
    a) 8.30 a.m. b) 8.30 p.m. c) 10.20 a.m. d) 10.20 p.m. e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
   $3 + 340 = ?^3$
   $343 = ?^3$
   ? = 7 **Ans: a**
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 **Ans: d**
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   $324 \times 6 + 1849 \times 7.5 = ?$
   ? = 15811 ≅ 15810 **Ans: a**
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   ∴ ? = 8–5 ⇒ 3 **Ans: b**
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   ? = 507 ≅ 505 **Ans: b**
6. In April:
   $= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ **Ans: c**
7. For Only 'D' continuous increment available. **Ans: c**
8. In January & February, kid's garments production is equal. **Ans: d**
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
   = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 **Ans: a**
10. $\text{Required } \% = \frac{180-160}{180} \times 100\%$
    = 11.11% **Ans: e**
11. In 2005,
    Difference = 250 – 200 = 50
    In 2006,
    Difference = 250 – 150 = 100
    In 2007,
    Difference = 400 – 100 = 300
    In 2008,
    Difference = 350 – 200 = 150
    In 2009,
    Difference = 400 – 300 = 100
    In 2010,
    Difference = 500 – 250 = 250 **Ans: c**
12. $\text{Req.}\% = \frac{350-100}{100} \times 100 = 250\%$ **Ans: b**
13. $\text{Req.}\% = \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
    ≅ 32% **Ans: a**
14. Required average
    $= \frac{200+250+100+350+400+500}{6}$
    $= \frac{1800}{6} = 300$ **Ans: e**
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
    7 : 8 **Ans: a**
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
    Total students ⇒ 100%
    $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$




No. of students who only like milk = 191 **Ans: d**
17. Students who only like tea and cold drink = 5 **Ans: a**
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 **Ans: b**
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 **Ans: b**
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 **Ans: c**
21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
$\text{time} = \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3} \text{ hours}$
= 20 min
∴ They meet at 10:20 a.m. **Ans: c**

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞలు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి



రొయ్యలు వెనక్కి ఈదుతాయి

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

మీకు తెలుసా?


ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా




అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది



అంకెలు కలపండి.. రంగులు వేయండి





గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి



కొల్లాపూర్‌లో కురుస్తున్న వర్షం

పంటలకు ప్రాణం పోసిన వర్షం

సాక్షి, నాగర్‌కర్నూల్ : ఇన్నాళ్లూ మొఖం చాటేసిన వర్షం ఆలస్యంగానైనా కరుణించడంతో వట్టిపోయిన పంటలకు ప్రాణం పోసినట్లయింది. పంటలు ఏపుగా పెరిగి కళ్లముందే వాడిపోతుండగా ఆందోళనకు గురైన రైతన్నకు ఈ వర్షం ఊరటనిచ్చినట్లయింది. కొల్లాపూర్ ప్రాంతంలో 3 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఈ ఏడాది ఇదే భారీవర్షంగా చెబుతున్నారు. అలాగే అచ్చంపేట ప్రాంతంలోనూ మూడ్రోజులుగా అడపాదడపా పడుతుండటంతో పైర్లు పచ్చగా కళకళలాడుతున్నాయి.



పచ్చగా కళకళలాడుతున్న మొక్కజొన్న పంట

హరితహారంలో భాగస్వాములు కండి

కలెక్టర్ ఈ.శ్రీధర్

నాగర్‌కర్నూల్ టౌన్: జిల్లాలో చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం హరితహారంలో భాగంగా బిజినేపల్లి మండలంలోని వట్టెం రిజర్వాయర్ పరిసర ప్రాంతాలు, పాలెం గ్రామంలో జిల్లా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం ఒక గొప్ప కార్యక్రమమని, మొక్కలు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయని, అందరూ మొక్కలు నాటితేనే ప్రజల మనుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

పెద్దకొత్తపల్లి: హరితహార కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించినపుడే లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని జొన్నలబొగుడ మహాత్మ గాంధీ ఎత్తిపోతల పథకం రెండో రిజర్వాయర్ వద్ద శనివారం మొక్కలు నాటారు. ప్రాజెక్టు వద్ద ఐదు వేల మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. నాటి ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి సంరక్షించాలన్నారు. జిల్లాలో 2.25కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వదిలేందుకు అధికారులు కార్యచరణను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మత్స్యసంపదను పెంపొందించడం వల్ల మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో చెత్త డంపింగ్‌యార్డుల కోసం స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి ప్రజలకు అంటురోగాలు రాకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాల, ముఖ్యంగా రుబెల్లా వ్యాక్సిన్లను విద్యార్థులకు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్‌లాల్, డీఆర్ఓ మధుసూదన్‌నాయక్, డీఆర్‌డీఏ పీడీ సుధాకర్, తహసీల్దార్ అశోక్, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కలెక్టర్, ఇతర అధికారులు

విద్యుత్ స్టోర్ మంజూరుకు కృషి

ట్రాన్స్‌కో నిర్వహణపై మంత్రి జూపల్లి సమీక్ష

నాగర్‌కర్నూల్ టౌన్: జిల్లాలో విద్యుత్ పరికరాల స్టోర్ మంజూరికి కృషిచేస్తానని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ట్రాన్స్‌కోశాఖ అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో విద్యుత్ శాఖలో 240 ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని మూడు నెలల్లోగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని, ఇందుకు ప్రభుత్వం రూ.125కే విద్యుత్ కనెక్షన్ ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం విజయవంతం అయ్యేందుకు క్షేత్ర స్థాయి అధికారులు కృషిచేయాలన్నారు. మండలాల వారీగా విద్యుత్ కనెక్షన్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ పరికరాల స్టోర్ లేకపోవడం వల్ల పలు పథకాలు ఆలస్యమవుతున్నాయని డీఈ విద్యాసాగర్ ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే జూపల్లి అక్కడినుంచే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డితో మాట్లాడారు. అంతకముందు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన 33మంది రైతులకు 38.37 ఎకరాలకు సంబంధించి రూ.2 కోట్ల 14లక్షల 15వేల చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో జేసీ సురేందర్‌కరణ్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

చిరువ్యాపారులకు న్యాయం చేయాలి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి, నల్లవల్లి రోడ్డు, శ్రీపురం చౌరస్తాలో డబ్బాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులందరికీ అధికారులు సమన్యాయం చేయాలని కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు, జెడ్పీటీసీ కొండా మణెమ్మ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సుమారు 500 కుటుంబాలు అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా డబ్బాలు తీసివేస్తే కొంతమందికే నూతన డబ్బాలు ఏర్పాటు చేయడం సరికాదని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం కాకుండా అందరికి న్యాయం చేయాలని కోరారు.

ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శిగా రమేష్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శిగా ఎస్.రమేష్‌ను నియమించినట్లు డీఈఓ జనార్దన్‌రావు ప్రకటనలో తెలిపారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు విద్యార్థుల పరీక్ష ప్రశ్నాపత్రాలను ప్రింట్ చేయించి పంపిణీ చేయడం ఆయన విధులని తెలిపారు.

నేడు జాగృతి ఆధ్వర్యంలో కవిసమ్మేళనం

కందనూలు: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో స్థానిక సీఎన్ రెడ్డి సేవాసదన్‌లో ఆదివారం ఉదయం కవి సమ్మేళనం నిర్వహించనున్నట్టు సాహిత్య విభాగ కన్వీనర్ వేముల నరేందర్, కన్వీనర్ పావని, కవి వనపట్ల సుబ్బయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మెన్ నందిని సిధారెడ్డి పాల్గొననున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఇతి వృత్తంగా కవిత్వాలు, ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు.

సర్వశిక్షా అభియాన్ జేఏసీ ఏర్పాటు

నాగర్‌కర్నూల్ రూరల్: సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఐఈఆర్‌పీ డబ్ల్యూ, సీఆర్ పీడబ్ల్యూ, ఎంఐఎస్‌డబ్ల్యూ, కేజీబీవీ, యూఆర్ఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్ విభాగాల జేఏసీని శనివారం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు పదిర రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాజవర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా మురళి, ఉపాధ్యక్షులుగా విష్ణు, శివలింగం, చంద్రశేఖర్, శ్రీనివాస్‌కుమార్, కార్యదర్శులుగా నాగేంద్రం, అంజి, సురేష్, మహిళా అధ్యక్షురాలిగా గోపిలత, ఉపాధ్యక్షులుగా శమీల్‌ఉన్నీసా, వెంకటమ్మ, ముఖ్య సలహాదారులుగా ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాఘవేందర్, ప్రచార కార్యదర్శిగా నాగరాజు,మన్యం, అసెంబ్లీ ఇన్‌చార్జిలుగా కురుమయ్య, సాయికుమార్, రవూఫ్, విజయభాస్కర్‌లు ఎన్నికయ్యారు. జేఏసీ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు.

నంద్యాల ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు

నాగర్‌కర్నూల్ క్రైం: కర్నూలు జిల్లా నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో అక్కడి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి విజయం కోసం స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు తరలివెళ్లారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా అక్కడి ఓటర్లను కలుసుకుని వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను ఓటర్లకు వివరించారు. నంద్యాలకు వెళ్లిన వారిలో జిల్లా కార్యదర్శి ఎండీ. ఉస్సేన్, రైతు సంఘం నాయకుడు నిరంజన్‌రెడ్డి, జిల్లా నాయకులు సదుర్ల తిర్పతయ్య, నాసర్ ఖాన్, హెచ్.శేఖర్, రాంరెడ్డి, ఎక్బాల్, గౌస్‌పాష, తదితరులు ఉన్నారు.



నంద్యాల నేతలతో వైఎస్ఆర్ సీపీ నాయకులు

గోదాంను పరిశీలించిన జేసీ

తిమ్మాజిపేట(నాగర్‌కర్నూల్): మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన గోదాంను శనివారం జేసీ సురేందర్‌కరణ్ పరిశీలించారు. బతుకమ్మ పండుగకు మహిళలకు ఇచ్చే చీరల స్టాక్ ఉంచడానికి గోదాం స్థాయిని చూశామని, ఇక్కడి నుండే ఇతర మండలాలకు చీరలు సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జేసీ వెంట తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

శిక్షకాదు.. మార్పురావాలి

నాగర్‌కర్నూల్ క్రైం: క్షణికావేశంలో, కక్షకట్టో నేరాలు చేసి జైలుకు వచ్చేవారికి శిక్ష విధించేది మార్పుకోసమేనని సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక సబ్‌జైలులో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఖైదీలకు పలు సూచనలు చేశారు. చిన్నచిన్న విషయాలను మనసులో పెట్టుకుని నేరాలు చేసి జైలుపాలైతే పిల్లల భవిష్యత్ పాడైపోతుందని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిర్పతయ్య, లోక్‌అదాలత్ అధ్యక్షుడు బాబుపియర్స్, న్యాయవాదులు ఎస్వీ శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాగాభరణం వితరణ

అచ్చంపేట రూరల్: శ్రీశైలఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వరంలో శనివారం హైదరాబాద్‌లోని బాగ్‌అంబర్‌పేట వాస్తవ్యులు ఎం.కిష్టారెడ్డి, కమల దంపతుల కుమారడు శ్రీనివాస్‌రెడ్డి రూ.42వేల 390 విలువైన వెండి నాగాభరణాన్ని తయారుచేయించారు. శనివారం ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కృతజ్ఞతగా వారిని ఘనంగా సన్మానించారు.



నాగాభరణంను అందిస్తున్న దాతలు

శ్వేతపత్రం విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్: ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అరవింద్‌చారి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీసీ సంక్షేమ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖాళీలపై ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడంతో నిరుద్యోగుల్లో గందరగోళం నెలకొంటుందని, శాఖలవారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు కార్తీక్, కాళ్ల నిరంజన్, రవీందర్‌గౌడ్, నేష లక్ష్మయ్య, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మలిసంధ్యలో.. మేమున్నామని!

నేడు వయో వృద్ధుల దినోత్సవం



ఆదర్శం చంద్రశేఖర్ చేయూత


అధునాతన వృద్ధాశ్రమ భవనం

- ఉన్నదంతా అనాధ వృద్ధుల ఆశ్రమం కోసమే..
- అధునాతన సౌకర్యాలతో ఆశ్రమం ఏర్పాటు

కోస్గి(నారాయణపేట): స్వార్థపూరితంగా ఆలోచించే నేటి సమాజంలో తనకున్నదంతా జీవితం చివరి గడియలు గడుపుతూ అందరు ఉండి కొందరు, ఎవరూలేక మరికొందరు నిరాధారణకు గురవు తున్న వృద్ధుల కోసం ఖర్చు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు విశ్రాంత అధ్యాపకుడు చంద్రశేఖర్. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా పని చేసి 2015లో పదవీ విరమణ పొందారు చిన్నరాజు చంద్రశేఖర్. పదవీ విరమణ అనంతరం అనాధలకు, వృద్ధులకు తనవంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా తన తల్లి స్మారకార్థం రాజరాజేశ్వరి స్మారక సదన్ పేరుతో రూ.60లక్షల వ్యయంతో సొంతంగా స్థలం కొనుగోలు చేసి అధునాతన సౌకర్యాలతో ఉచిత అనాధ వృద్ధాశ్రమం నిర్మించారు. భవనంలో వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన మొక్కలను పెంచి ఆహ్లాదకరమైన వాతవరణాన్ని సృష్టించారు. వృద్ధులు తమ సొంతింటిని, వదిలి వెళ్లిన వారిని మరచిపోయేలా అన్నీ రకాల సౌకర్యాలు కల్పించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న వృద్ధాశ్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం కోడంగల్ నియోజకవర్గ పరిధిలో సర్వే చేయించి అనాధలైన వృద్ధులు, నిరాధారణకు గురైన వారి వివరాలు సేకరించి ఆదరిస్తున్నారు. ఇప్పటివరకు ఆశ్రమంలో చేరిన ఆరుగురు వృద్ధులు కొంతకాలం ఉండి వెళ్లిపోయారు. 2015లో తెలంగాణ రాష్ట్రం అందించిన అవార్డుల్లో ఉత్తమ సామాజిక సేవకుడిగా మండల స్థాయిలో అవార్డు అందుకున్నారు.

సేవా చేయడంలోనే సంతృప్తి

లేనివారికి చేయూతనివ్వడం లోనే సంతృప్తి ఉంటుంది. నేటి సాంకేతిక యుగంలో తమ సంపాదనలో పడి కన్న వారిని పట్టించుకోలేని వారు ఎందరో ఉంటున్నారు. అనాధ, నిరాధారణకు గురైన వృద్ధులను ఆదుకోవాలనే సంకల్పంతో ఆశ్రమం కట్టించాను. నేను ఉన్నంత కాలం సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యం. ఎక్కడైనా అనాధ వృద్ధులుంటే 9177686797, 9705867767 నంబర్లకు సంప్రదించగలరు.

– చంద్రశేఖర్, వృద్ధాశ్రమ వ్యవస్థాపకుడు,కోస్గి


దత్తాత్రేయ సేవాసదన్‌లో సేదతీరుతున్న వృద్ధులు

దత్తాత్రేయ సేవాసదన్

అనాథ వృద్ధులకు అండగా రవీందర్‌రెడ్డి

ఖిల్లాఘనపురం(వనపర్తి): మండల పరిధిలోని సోళీపురం గ్రామానికి చెందిన తీనేటి రవీందర్‌రెడ్డి 15ఏళ్ల క్రితం గోపాల్‌పేట మండలం చెన్నూరుకు చెందిన రమణమ్మ అనే వృద్ధురాలిని ఎవరూ పట్టించు కోకపోవడంతో సోళీపురం గ్రామానికి వచ్చింది. అక్కడకూడా ఎవరూ పట్టించుకోక పోవడంతో రోడ్లపై దిక్కులేకుండా ఉండడంతో చలించిన రవీందర్‌రెడ్డి ఓ వృద్ధాశ్రమానికి పంపించాడు. అక్కడివారు ఆశ్రమంలో చేర్చుకోకపోవడంతో ఆవేదనతో ఆయన తానే ఎందుకు చేరదీయకూడదని నిర్ణయించుకున్నాడు. అలా రమణమ్మతో మొదలైన ఆశ్రమం 25మంది వరకు చేరింది. అనాధల సంఖ్య ఏటా పెరగడంతో వారికి ఇబ్బందులు రాకూడదని రూ.35లక్షలతో తన వ్యవసాయ భూమిలో దత్తాత్రేయ సేవాసదన్ పేరుతో పక్కాభవనం కట్టించాడు. ప్రస్తుతం ఈ ఆశ్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలలనుంచి వచ్చిన 20మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు.


ప్రభుత్వం సహకరించాలి



అనాధవృద్ధులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆశ్రమాన్ని నడుపుతున్నాను. ప్రతి నెల నిర్వహణ ఖర్చు రూ.30వేల వరకు వస్తుంది. ఇప్పటివరకు ఎవరి సాయంలేకుండా నిర్వహించాను. ప్రభుత్వం, దాతలు సహకారం అందిస్తే మరిన్ని సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నా.

– రవీందర్‌రెడ్డి, నిర్వాహకులు, సోళీపురం

కొడుకులు పట్టించుకోవడం లేదు



నాకు ఇద్దరు కొడుకులు. పట్టించుకోవడంలేదు. రెండేళ్లుగా ఈ ఆశ్రమంలోనే ఉంటున్నా. రవి సారు మంచిగా చూసుకుంటున్నాడు. ఏ కష్టాలు లేవు. – రాంరెడ్డి, బీరెల్లి, గద్వాల జిల్లా


సాక్షి Weekend 9 నేడు వయోవృద్ధుల దినోత్సవం
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

వృద్ధులకు వడ్డిస్తున్న షహనాజ్‌బేగం



పండుటాకులకు ఆధారం..

లెనిటీ శరణాలయం

దాతల చేయూతతో ఆశ్రమం నిర్వహణ

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ చేయూత లేకపోయినా 13ఏళ్లుగా పండుటాకులను చేరదీసి అక్కున చేర్చుకుంది అచ్చంపేట మండలం బొల్లగట్‌పల్లి స్టేజీ సమీపంలోని లెనిటీ ఫౌండేషన్ వృద్ధాశ్రమం. దాతల సహకారంతో అనాధ వృద్ధులకు అండగా నిలిచింది. పదిమంది అనాధ వృద్ధులకు ఆసరాగా నిలుస్తోంది. అచ్చంపేటకు చెందిన ఎంఏ ఖదీర్, షహనాజ్‌భేగం పూర్తి వసతులతో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు చేయూతనందిస్తున్నారు. అచ్చంపేట పాతబస్తీకి చెందిన ఖదీర్ బతుకు దెరువు కోసం 1993లో హైదరాబాద్ వలస వెళ్లి చిన్న డబ్బా పెట్టుకుని చేతి గడియారాల రిపేరు చేసేవారు. ఒక రోజు చెత్తకుండీ వద్ద తిని పడేసిన విస్తరాకుల్లోని ఎంగిలి మెతుకులను ఇద్దరు వృద్ధ దంపతులు తినటాన్ని చూసి చలించిపోయాడు ఖదీర్. ఆ సంఘటననే ఖదీర్‌ను సమాజసేవ వైపు మళ్లించింది.

2005లో ఏర్పాటు

పట్టణంలో కిరాయికి ఓ ఇల్లును తీసుకుని 2005లో లెనిటీ ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా అనాధ వృద్ధాశ్రమాన్ని నెలకొల్పాడు. స్థానికంగా అచ్చంపేటలోనే ఉంటూ గడియారాల రిపేర్ చేస్తూ సంపాదించిన సొమ్ములో కొంత ఆశ్రమ నిర్వహణ కోసం వెచ్చిస్తూ దాతల సహకారంతో పది మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించాడు. ఖదీర్ భార్య షహనాజ్‌భేగం సహకారంతో వృద్ధులను ఆదుకుంటున్నాడు. ఆశ్రమం శాశ్వతంగా ఉండేందుకు బొల్లగట్‌పల్లి స్టేజీ సమీపంలో దాత ఇచ్చిన భూమిలో కొంత భాగం ఆశ్రమాన్ని నిర్మించాడు. మరికొంత భాగం ఫిల్లర్ల వరకు పరిమితమైంది. వినోదం కోసం టీవీ, ఉదయం టీ, టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. వారానికోసారి కోడిగుడ్డును అందిస్తున్నారు.

సంతోషంగా ఉన్నా..



ఆశ్రమంలో అన్ని వసతులు ఉన్నాయి. నిత్యం కడుపునిండా భోజనం అందిస్తున్నారు. సంతోషంగా ఉన్నా. కుటుంబ సభ్యులు కూడా గుర్తుకు రావడం లేదు. ఎలాంటి లోటు లేకుండా ఖదీర్ చూసుకుంటున్నాడు.

– మందరి బాలయ్య, చౌటపల్లి,అచ్చంపేట

ప్రభుత్వం సాయంచేయాలి



వృద్ధుల సంతోషమే తృప్తిని ఇస్తోంది. ప్రభుత్వం సాయం చేయాలి. దాతల సహకారంతో ఆశ్రమాన్ని నడుపుతున్నా. నడింపల్లికి చెందిన దాత రాఘవరెడ్డి 10గుంటల భూమిని ఉచితంగా ఇచ్చారు. అమ్రాబాద్ బాల్యమిత్రుల సహకారంతో భవన నిర్మాణం కొంత మేరకు చేపట్టాం. దాతలు సహకరిస్తే మిగతా భాగం నిర్మించి వృద్ధులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తా. – ఎంఏ ఖదీర్, సంస్థ వ్యవస్థాపకుడు


జడ్చర్ల వయో వృద్ధుల సేవాకేంద్రం

- 18ఏళ్లుగా 168మందికి ఆశ్రయం
- తండ్రి ఆశయం కోసం తనయుడు

జడ్చర్ల టౌన్: కన్నకొడుకు కాదంటే ఒకరు, అసలు సంతానమే లేక దిక్కులేకుండా ఉన్న వారు ఇంకొందరు, అందరూ ఉన్నా ఎవరు పట్టించుకోకపోవటంతో మరికొందరు దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి ఆశ్రయమిస్తుంది జడ్చర్ల వయో వృద్ధుల సేవాకేంద్రం. 1999 ఆగస్టులో బాదం శ్రీనివాసులు ప్రారంభించిన సేవాకేంద్రం 18ఏళ్లుగా 168మందికి ఆశ్రయం కల్పించింది. ఆయన హఠాన్మరణం పొందడంతో తండ్రి ఆశయాన్ని కొనసాగించేందుకు 16ఏళ్లుగా తనయుడు బాదం సంజీవ్ కేంద్రం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కేంద్రంలో 17మంది ఆశ్రయం పొందుతుండగా 13మంది మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. రూరల్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఈ కేంద్రం నిర్వహిస్తున్నారు. కేంద్రంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా ప్రాంతాలనుంచి వచ్చిన వారు ఆశ్రయం పొందుతున్నారు. కేంద్రంలో 20మంది ఆశ్రయం పొందేందుకు కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే నిధులు సకాలంలో రాకపోయినప్పటికీ వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం రెండు పర్యాయాలు టీస్నాక్స్, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు సమకూర్చటంతోపాటు పండగలకు మాంసాహారం అందిస్తున్నారు. ప్రతినెల రెండు పర్యాయాలు వైద్యచికిత్సలు, అవసరమైన మాత్రలు అందజేస్తుంటారు.


కాలక్షేపం కోసం బారకట్ట ఆడుతున్న వృద్ధులు

కొడుకులు, కోడళ్లు ఉన్నా..



సికింద్రాబాద్ అడ్డగుట్టలో ఇద్దరు కొడుకులు, కోడళ్లు ఉన్నారు. ఉన్న ఆస్తంతా లాక్కున్నారు. 99లో ఇక్కడ కేంద్రం పెడుతున్నారని తెలిసి వచ్చాను. అప్పటినుంచి ఇప్పటివరకు కేంద్రంలోనే ఉంటున్నా. ఇక్కడ ఉన్న నాలాంటి వాళ్లే నాకు ఆప్తులుగా మారిపోయారు.

– వెంకటలక్ష్మమ్మ, అడ్డగుట్ట, సికింద్రాబాద్

ఎవరూ లేకనే..



నాభర్త ఐదేళ్లకింద మరణించాడు. సొంతూరు చెన్నరావుపల్లిలో ఇల్లుండే అక్కడే ఉండేదాన్ని. చాతకాకుండ అయినందుకు నా తమ్ముడి కొడుకులు రెండేళ్ల క్రితం ఇక్కడికి తీసుకొచ్చి వదిలేసిండ్రు. ఇక్కడ నాలాగే ఇంతమంది ఉన్నారు. నాకు పూర్తిగా చేతగాకుండా అయింది. ఆశ్రమంలో ఉండే వాళ్లు సాయం చేస్తున్నారు.

– రాంచంద్రమ్మ, చెన్నరావుపల్లి

కోడలు నెగ్గనీయలే



మాది షాబాద్ వద్ద సంకెపల్లిగూడెం. ఉన్న ఒక్క కొడుకుకు పెళ్లయ్యాక నా కోడలు ఇబ్బంది పెట్టింది. చేసేది లేక ఆరేడేళ్లుగా ఇక్కడికి వచ్చి ఉంటున్నా. పింఛను పైసలకోసం ఊరికెళ్తాను. పోయినపుడు కొడుకు, మనవళ్లు, మనవరాళ్లను చూసి వస్త. ఇక్కడ నాతోటి వారితో కాలక్షేపం బాగానే ఉంది.

– లలితమ్మ, సంకెపల్లిగూడెం

నాన్న ఆశయం కోసమే..



వృద్ధుల సేవాకేంద్రం నిర్వహించటం భారంగా ఉంది. అయినప్పటికీ సమాజ సేవ చేయాలనే నాన్న ఆశయం కొనసాగించేందుకు కేంద్రం నడిపిస్తున్నా. ప్రభుత్వం నుంచి కేంద్రానికి నిర్వహణకోసం డబ్బులు రెండు మూడేళ్లకోమారు మాత్రమే వస్తాయి. అప్పటివరకు మా భాగస్వాములు వద్ద వడ్డీలేకుండా డబ్బులు తెచ్చి ఇబ్బందులు రాకుండా చూస్తున్నా.

– బాదం సంజీవ్‌కుమార్, సేవాకేంద్రం నిర్వహకులు


ఆశ్రమంలో వృద్ధులు

అభాగ్యులకు అండగా..

ప్రశాంతి నిలయం

కందనూలు: జీవనయానంలో చివరి మజిలీకి చేరి అలిసిపోయిన వారు రకరకాల కారణాలతో వృద్ధాశ్రమానికి చేరారు. అలుపనేది లేకుండా ఉరికిన ఆ అడుగులకు ఇప్పుడు ఉపశమనం అందించాల్సిన కుటుంబసభ్యులు వారిని కాదనుకున్నారు. కన్నావారినే భారం అనుకున్న బిడ్డలను నిందించలేక కాలంతో పరిగెత్తలేక ఏదో అద్భుతం జరగకపోతుందా తమను అక్కున చేర్చుకునే తమ వారు తిరిగి రాకపోతారా అంటూ పండుటాకులు తహతహలాడుతున్నాయి. అలాంటి వృద్ధులను చేరదీసింది ప్రశాంత నిలయం. సుమారు రెండు దశాబ్దాలుగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం శివారులో మిషనరీ సంస్థ 1994మార్చిలో ఆశ్రమం ప్రారంభించారు.

ప్రశాంతి నిలయం ప్రస్థానం

1994లో పూణేకు చెందిన గార్లో భోన్‌విన్ అనే క్రిష్టియన్ మతస్తుడు వట్టెం సమీపంలో ఈ వృద్ధాశ్రమాన్ని నిర్మించి ప్రశాంత నిలయంగా పేరు పెట్టాడు. మొదట్లో ఇద్దరు వృద్ధులతో ప్రారంభమైన ఆశ్రమం ప్రస్తుతం 34మంది, ముగ్గురు సిబ్బందితో నడుస్తోంది. గార్లో భోన్‌విన్ 1994 డిసెంబర్ 27న మరణించడంతో పూణేకు చెందిన స్వచ్ఛంద సంస్థ ఆశ్రమబాధ్యతలు స్వీకరించింది. ఆశ్రమాన్ని ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహిస్తూ నిత్యం మూడు పూటలా భోజనం అందిస్తున్నారు. వారంలో ఒకరోజు ఉచిత వైద్యం, అవసరమయిన వైద్య పరీక్షలు చేయిస్తారు.


ఆశ్రమంలో భోజనం చేస్తున్న వృద్ధులు

పట్టించుకోవడం లేదు



నవమాసాలు మోసి పెద్ద చేసిన పిల్లలు తల్లిదండ్రులను కాదనుకోవటం మరీ దారుణం. మాది కొల్లాపూర్ పట్టణం. నాకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నా నా ఆలనాపాలనా వారు చూడటం లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. నా చిన్న కొడుకు వచ్చి ఆశ్రమంలో వదిలిపెట్టి వెళ్లాడు. ఇక్కడకు వచ్చి పదేళ్లవుతుంది.

– శేషమ్మ, ప్రశాంతి నిలయం

అర్థం చేసుకోవాలి



వయస్సు మీరే కొద్ది శరీరంలో శక్తి తగ్గుతుంది. వృద్ధులు సమాజంలో ఒక భాగం అన్న సంగతి మరువరాదు. చిన్నపిల్లలను దత్తత తీసుకున్నట్లుగానే పెద్దలను, నా అన్న వారు లేని వారిని దత్తత తీసుకునే మానవత్వం సమాజంలో రావాలి.

– విశ్వనాథం, వృద్ధుడు,(కోదాడ), ప్రశాంతి నిలయం

ఏ లోటు రానివ్వడం లేదు



నా అన్నవారు కాదనటంతో ఆశ్రమానికి చేరిన వారికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటున్నాం. వయస్సులో బాగా కష్టపడి ఉన్నాదంతా వారి సంతానానికే పెట్టి, ప్రస్తుతం వట్టి చేతులతో ఇక్కడికి వచ్చారు. వారికి అన్నీ తామే అన్నట్లుగా చూసుకుంటున్నాం. వారి ఇంట్లో ఉండే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం.

– సిస్టర్ విజయ, ఆశ్రమ నిర్వహకురాలు

ప్రమాదకరంగా సీసీరోడ్డు



అచ్చంపేట: అచ్చంపేట పట్టణంలోని ప్రగతి కళాశాల రోడ్డు వద్ద సీసీ రోడ్డు ప్రమాద భరితంగా ఉంది. నగరపంచాయతీ వారు పైపులైన్ కోసం తవ్వినప్పుడు రోడ్డు కింద త్వవి వదిలేశారు. పెద్ద వాహనం వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సీసీ రోడ్డును బాగు చేయాలి. – నరసింహ, అచ్చంపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

మొదలెట్టారు..
వదిలేశారు

- తొమ్మిదేళ్లుగా నిర్మాణ దశలోనే చెంచు మహిళా సమాఖ్యలు
- అద్దెభవనాల్లో అరకొర వసతుల మధ్య తప్పని ఇబ్బందులు



అచ్చంపేటలో వేసిన శిలాఫలకం

అచ్చంపేట: పొదుపు సంఘాల మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. మండల మహిళా సమాఖ్యలకు పక్కా భవనాలు లేక పొదుపు సంఘం మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెంచు సమాఖ్యలు, స్త్రీశక్తి, ఇందిరక్రాంతి పథకం (ఐకేపీ)కు భవనాలు పునాదులు దాటడం లేదు. నిధులు మాత్రం ఖర్చయ్యాయి. ఉప్పునుంతల, అమ్రాబాద్ మండల సమాఖ్య (స్త్రీశక్తి) భవనాలు అచ్చంపేట, అమ్రాబాద్ చెంచు సమాఖ్య భవనాలు ఏళ్ల గడుస్తున్నా పూర్తి కావడం లేదు.

ఏళ్లుగా పెండింగ్

అచ్చంపేట మండల చెంచు మహిళా సమాఖ్య భవన నిర్మాణపు పనులు తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్నాయి. ఐటీడీఏ ఆధ్వర్యంలో అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్ మండలాలకు ఒక్కొక్క మండల మహిళా సమాఖ్య భవనం కోసం రూ.10 లక్షల చొప్పును రూ.40 లక్షల నిధులు మంజూరు చేశారు. బల్మూర్, లింగాల మండల చెంచు సమాఖ్య మినహా ఎక్కడ పూర్తి స్థాయిలో పనులు జరగలేదు. అచ్చంపేట, అమ్రాబాద్ రెండు మండలాల్లో సమాఖ్యలు అద్దె భవనాల్లో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అచ్చంపేట రాజీవ్‌నగర్ కాలనీలో చేపట్టిన పనులు కప్పు వరకు వేసి వదిలి వేశారు. నిధులు ఉండి కూడా భవన పనులు ముందుకు సాగడం లేదు. అమ్రాబాద్‌లో ఫిల్లర్ గుంతలు కూడా తీయలేదు. చెంచు మహిళలు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ సంఘాలతో మండల సమాఖ్యను ఏర్పాటు చేశారు. భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.



అచ్చంపేటలో నిర్మాణం పూర్తికాని మహిళా సమాఖ్య భవనం

అసంపూర్తిగా స్త్రీశక్తి భవనాలు

ఉప్పునుంతల మండల పరిషత్ కాంప్లెక్స్ సముదాయంలో 2011నవంబరు 13రెండవ సారి రూ.25లక్షలతో మండల మహిళా సమాఖ్య భవనం(స్త్రీశక్తి భవనం) కోసం రెండవ విడత రచ్చబండలో అప్పటి మంత్రి డికెఅరుణ తిరిగి శంఖుస్థాపన చేసి ఆరేళ్లవుతుంది. ఆ నిధులతో స్త్రీ శక్తి భవనాన్ని గోడలు కట్టిలోనే వదిలేశారు. ప్రభుత్వం మరో రూ.7లక్షలు మంజూరు చేయడంతో కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టినా పూర్తికాలేదు. ఉప్పునుంతల ఐకేపీ కార్యాలయం ప్రభుత్వ ఆస్పత్రి క్వార్టర్‌లో కొనసాగుతోంది. భవనాలు లేకపోవడంతో నెల నెలా నిర్వహించే ఈసీ సమావేశాలు, ఇతర అవగాహన సదస్సుల నిర్వహణకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. గత్యంతరం లేక ఆరుబయట సమావేశాలు నిర్వహించుకొనే దుస్థితి నెలకొంది.

న్యూస్ బాక్స్

నీట్ ర్యాంకర్‌కు సన్మానం



నిహారికను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అచ్చంపేట రూరల్: ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన అచ్చంపేటకు చెందిన ఉపాధ్యాయుడు శంకర్ కుమార్తె నిహారికను శనివారం పట్టణంలోని ఏయూపీఎస్‌లో ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాంచంద్రం, ఉపాధ్యాయులు సోమ సాయిబాబు, రామకృష్ణారెడ్డి, శంకర్, కవిత, లక్ష్మి, సురేష్ పాల్గొన్నారు.

నేడు ఆయుర్వేద మందు పంపిణీ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం ప్రాంగణంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం ఆయుర్వేద చుక్కల మందు వేయనున్నట్లు వికాస తరంగిణి కన్వీనర్ పాపిశెట్టి అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చుక్కల మందు వలన రోగ నిరోధక శక్తి పెరుగుతోందని, ఒక నెల నుంచి 16 సంవత్సరాల చిన్నారులకు చుక్కల మందు వేయనున్నామని తెలిపారు.

మొక్కలు నాటుదాం: ఎస్ఐ

అచ్చంపేట రూరల్: మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని రక్షిద్దామని ఎస్ఐ అనుదీప్ కోరారు. శనివారం మండలంలోని పల్కపల్లిలో మొక్కలు నాటారు. యువత, మహిళలు ముందుకు వచ్చి మొక్కలు అధికంగా నాటాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహాగౌడ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, సాయిరెడ్డి, హరిశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిలబడి నిరసన

అచ్చంపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం వనపర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు తిర్పతయ్య, చిన్నయ్య, రాము డిమాండ్ చేశారు. ఆలిండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు పట్టణంలోని సబ్ పోస్టాఫీసు ముందు చేపట్టిన తపాల ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి నాలుగో రోజుకు చేరాయి. తపాల ఉద్యోగులు ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. దీక్షకు వివిధ సంఘాల నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో తపాల ఉద్యోగులు గాంస్య, వెంకటయ్య, వెంకటకృష్ణారావు, బాలాజీ, ప్రశాంత్, వెంకటాచారి, ముస్తఫా, నవీన్, శిల్ప, రషీద్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న తపాల ఉద్యోగులు

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి



నూతన డైరెక్టర్ రేణయ్యను సన్మానిస్తున్న మత్స్య సహకార సంఘం నాయకులు

అచ్చంపేట రూరల్: టీఆర్‌ఎస్ ప్రభుత్వం మత్స్యకారులను ప్రోత్సహిస్తోందని ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, డైరెక్టర్ మోక్తాల రేణయ్య అన్నారు. నూతనంగా డైరెక్టర్‌గా ఎన్నికైన రేణయ్యను అచ్చంపేట నియోజకవర్గ మత్స్య సహకార సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ రేణయ్య మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఈదప్ప, డైరెక్టర్ బాల్‌రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నల్లమలలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు పదిర జంగయ్య, వెంకటయ్య, సురేష్, శ్రీను, లింగస్వామి, శ్రీశైలం, వెంకటయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

విగ్రహం ఏర్పాటు చేయాలి



అచ్చంపేట రూరల్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంకుబండ్‌పై ఏర్పాటు చేయాలి. అలాగే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలి. ఆయన చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలి. వృద్ధాప్య గీతకార్మికులకు రూ. 2వేలు పింఛను ఇవ్వాలి. ప్రమాదవశాత్తు మరణించే కార్మికుల కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. – గండు శ్రీనివాస్‌గౌడ్

పార్కులు ఏర్పాటు చేయాలి



అచ్చంపేట రూరల్: పట్టణంలోని పార్కులు ఏర్పాటు చేయాలి. ఉదయం నుంచి వివిధ పనుల్లో బిజీగా గడుపుతాం. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపటానికి పార్కులు లేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే పట్టణంలో పార్కులు ఏర్పాటు చేయాలి. – రాజు, మారుతినగర్, అచ్చంపేట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
మన అచ్చంపేట
నాగర్‌కర్నూల్
ఆదివారం I ఆగస్టు I 20 I 2017
12



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం : జయ జానకి నాయక

సత్యలక్ష్మి : లై

అమ్రాబాద్ ఎత్తిపోతలపై స్పష్టత ఇవ్వాలి

మన్ననూర్: వ్యవసాయ రంగంలో పూర్తిగా వెనుకబడిన అమ్రాబాద్ మండలానికి నక్కలగండి ఎత్తిపోతల పథకం ద్వారా మండల ప్రజలకు తాగు, సాగునీరు అందిస్తామని ప్రభుత్వం స్పష్టత కల్పించాలని అమ్రాబాద్ మండల జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ డిమాండ్ చేశారు. శనివారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. అధికార పక్షం నాయకులు అవకాశవాదం కోసం ఎత్తిపోతల పథకంపై మండల ప్రజలు, రైతాంగాన్ని ఆశల పల్లకిలో ఊరేగించి ఊసే ఎత్తడం లేదని ఆమె దుయ్యబట్టారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సంబు శోభ వెంకటరమణ, వటువర్లపల్లి ఎంపీటీసీలు అలివేల పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం

అచ్చంపేట రూరల్: ప్రయాణికుల సౌకర్యార్థం కోసం అచ్చంపేట డిపో నుంచి ఉదయం 3గంటల 15 నిమిషాలకు అచ్చంపేట నుంచి హైదరాబాద్‌కు బస్సు సర్వీసును ప్రారంభించినట్లు డీఎం నారాయణ, టీఎంయూ డిపో సెక్రటరీ దాసపత్రి వెంకటేష్, నాయకులు జేఆర్‌రెడ్డి, ఏకే గౌడ్ తెలిపారు. ప్రయాణీకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

- శాంతి కమిటీ సమావేశంలో సీఐ రామకృష్ణ

అచ్చంపేట రూరల్: గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని అచ్చంపేట సీఐ రామకృష్ణ కోరారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమావేశ హాలులో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతిష్టించే విగ్రహాలు, నిర్వాహకుల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. డీజేకు అనుమతి లేదన్నారు. బలవంతంగా చందాలు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బలవంతంగా చందాలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ అనుదీప్, సర్పంచులు నర్సింహగౌడ్, రఘుపతి, నీరంజన్, నాయకులు రామాచారి, లోక్యనాయక్ పాల్గొన్నారు.



అచ్చంపేటరూరల్: మాట్లాడుతున్న సీఐ రామకృష్ణ

ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి

ఉప్పునుంతల: గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్‌ఐ మోహన్ ఉత్సవాల సూచించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలోని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులతో గణేష్ ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనం వరకు ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిభావంతో మెలిగితే సమస్యలు తలెత్తవని చెప్పారు. డీజే సౌండ్‌బాక్స్‌ను పూర్తిగా నిషేధిస్తున్నామని తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మన్ననూర్: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరుణంలో జరుపుకునేందుకు అనుసరించాల్సిన పద్ధతులను ఉత్సవ కమిటీలకు అందజేశామని ఎస్సై కృష్ణయ్య తెలిపారు. అమ్రాబాద్ మండలం ఈగలపెంట పోలీస్ స్టేషన్ పరిధిలోని వటువర్లపల్లి, దోమలపెంట, ఈగలపెంట, పా తాలగంగ గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే ఆయా సం ఘాల నాయకులకు పలు సూచనలు చేశామన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ ప్రేమ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ బూదాల ప్రసాద్, ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఉప్పు శ్రీను, గురువయ్య, ఇస్మాయిల్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు సహకరించాలి

అమ్రాబాద్: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు సహకరించాలని సీఐ పల్లె శ్రీనివాస్, ఎస్‌ఐ జహంగీర్ యాదవులు సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఉత్సవాల నిర్వాహణ శాంతి భద్రతల పరిరక్షణ అనే అంశంపై ఎంపీటీసీలు, సర్పంచులతో సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. ఆదివారం ఉదయం పదిగంటలకు వినాయక ఉత్సవాల నిర్వాహకులకు పోలీసు స్టేషన్‌లో సమావేశం ఉంటుందని అందరూ హాజరుకావాలని సూచించారు.

Zone Guide

నేడు బోనాలు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని అంకాలమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, గౌరవ సలహాదారుడు మోక్తాల రేణయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నగరపంచాయతీ ఛైర్మన్ తులసీరాం, నాయకులు మనోహర్, నర్సింహగౌడ్ పాల్గొంటారని తెలిపారు.

రేపు నేత్రవైద్య శిబిరం

లింగాల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 21సోమవారం జిల్లా అంధత్వ నియంత్రణ, అచ్చంపేట లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి శ్రీకాంత్, ఆప్తాల్మిక్ గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి 12.30 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమగు వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లను చేయిస్తారని వారు తెలిపారు.

రేషన్ డీలర్ల సమావేశం

లింగాల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రేషన్ డీలర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శరబందు శనివారం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని రేషన్ డీలర్లందరూ హాజరుకావాలని తహసీల్దార్ కోరారు. చీరల పంపిణీ అంశంపై చర్చిస్తారని ఆయన తెలిపారు.

ఇంటర్వ్యూ

అనుమతి తీసుకోవాలి

– ఎస్.రామకృష్ణ, సీఐ



అచ్చంపేట: వినాయకుడి మండపాలకు ఉత్సవ కమిటీ సభ్యులు అనుమతి తీసుకోవాలని సీఐ ఎస్. రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: వినాయక చవితికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రశాంతంగా నిర్వహించడానికి తగుచర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: విగ్రహాల ఏర్పాటుకు అనుమతి అవసరమా?

జవాబు: అవును. నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వారి పేర్లు, ఫోన్ నంబర్లను నమోదు చేయాలి.

ప్రశ్న: మైక్‌లు, డీజేలకు అనుమతి ఉందా?

జవాబు: మండపాల వద్ద మైక్‌లను ఏర్పాటు చేసేందుకు చలాన్ చెల్లించాలి. డీజేలకు అనుమతి లేదు.

ప్రశ్న: చందాలు వసూళ్లు చేయవచ్చా?

జవాబు: బలవంతంగా కాకుండా భక్తిభావంతో ఇచ్చే చందాలను స్వీకరించాలి. రోడ్లకు అడ్డంగా రాళ్లు పెట్టడం, వాహనాలను నిలపడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు పెడుతాం. బెయిల్ ఉండదు. బలవంతంగా వసూళ్లు చేస్తే చర్యలు తీసుకుంటాం.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఏర్పాటు

అమ్రాబాద్: పీఆర్‌టీయూ మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు గౌరవ అధ్యక్షుడు దశరథం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడుగా మల్లికార్జున్‌రావు, ప్రదాన కార్యదర్శిగా నిరంజన్, అసోషియేట్ అధ్యక్షుడిగా సీతారాం, ఉపాధ్యక్షురాలుగా రమాదేవి, కార్యదర్శి తుకారాం, మల్లిక, శ్రీధర్‌తో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మహాధర్నా వాల్‌పోస్టర్ విడుదల

అచ్చంపేట రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించే ఛలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను శనివారం సాయంత్రం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద విడుదల చేశారు. ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటనారాయణరెడ్డి కోరారు.

'సామూహిక సెలవులకు సిద్ధమవ్వాలి'

అమ్రాబాద్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటిన ఉద్యోగుల సామూహిక సెలవులు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ డివిజన్ అధ్యక్షుడు జైపాల్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో వాల్ పోస్టర్లను అవిష్కరించారు. వాల్ పోస్టర్ల అవిష్కరణలో దశరథం, జైపాల్ ఉన్నారు.

ఆటో బోల్తా: ఒకరికి గాయాలు

అచ్చంపేట రూరల్: అతివేగంగా వస్తున్న ఓ ఆటో బోల్తాపడిన సంఘటన శనివారం పట్టణం సమీపంలోని శ్రీశైలం– హైదరాబాద్ ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది.అందులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి తలకు బలమైన గాయమైనట్లు స్థానికులు తెలిపారు.

మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలి

అచ్చంపేట రూరల్: వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచులు నర్సింహగౌడ్, రఘుపతి, బోడ్కనాయక్ అన్నారు. శనివారం మండలంలోని బొమ్మన్‌పల్లి, చౌటపల్లి, పల్కపల్లితో పాటు వివిధ గ్రామాల్లోని పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఆర్ కృష్ణ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



అచ్చంపేటరూరల్‌లో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులకు వ్యాక్సిన్లు

బల్మూర్: మండలంలోని కొండనాగుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రలో శనివారం వైద్యాధికారి కృష్ణ ఆధ్వర్యంలో రుబెల్లా, తట్టు వ్యాధుల నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కొండనాగులలో 850మంది విద్యార్థులకు టీకాలు వేశామని ఆయన తెలిపారు.

పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సినేషన్

అమ్రాబాద్: మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శనివారం పిల్లలకు మీజిల్స్ రూబెల్లా టీకాలను వేశారు.

'ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి'

ఉప్పునుంతల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఎప్పటికప్పుడు ఎండగట్టాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని అచ్చంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఛత్రునాయక్‌కు అన్నారు. శనివారం ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి యువజన కాంగ్రెస్ సమావేశంలో ఛత్రునాయక్ మాట్లాడారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు చంద్రమౌళి అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పవన్ రమేష్‌యాదవ్, జంగులు, సునీల్, గోవర్ధన్, బాల్‌రాజు, శివశంకర్, అంజి, శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతే లక్ష్యం

లింగాల: పేద విద్యార్థులకు చేయూత అందించడమే లక్ష్యమని వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ వాస రాఘవేందర్ అన్నారు. శనివారం మండలంలోని దారారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వాసవీ క్లబ్ ఆధ్వర్యం లో బ్యాగ్‌లు, ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను అందజేశా రు. ఈ సందర్భంగా క్లబ్ జోన్ చైర్మెన్ మాట్లాడుతూ విద్య, వైద్య రంగంలో సేవలను అందిస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సైని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ పాండు, ఎస్సై విష్ణు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, వాసవీ క్లబ్ మండల శాఖ అధ్యక్షుడు నూకల శంకర్‌బాబు, వెంకటయ్య, కృష్ణ, నాగేశ్వరీ ఉన్నార.

నిర్మించినా.. నిరుపయోగం



కొల్లాపూర్‌రూరల్: మండలంలోని మొలచింతలపల్లి పరిధిలో చెంచు భ్రమరాంబకాలనీలో ఐటీడీఏ నిధుల నుంచి నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం నిరుపయోగంగా మారింది. ఉపకేంద్రం నిర్మించి పదేళ్లు కావస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. పరికరాలన్నీ తుప్పుపట్టాయి. అధికారులు స్పందించి ఉపకేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

నడక..యాతనే!

- నత్తనడకన ఉడుముల వాగు హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం
- ఏడాది కావస్తున్నా.. పునాదుల వద్దే పనులు
- నల్లమల గ్రామాలకు రహదారిలేక ఇక్కట్లు
- పాలకులపై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఉడుములవాగుపై పునాదుల వద్దే నిలిచిన బ్రిడ్జి నిర్మాణం పనులు

కొల్లాపూర్‌రూరల్: మండల పరిధిలోని మొలచింతలపల్లి, ముకిడిగుండం ప్రధాన దారిలో ఉడుముల వాగుపై నిర్మాణం చేస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనులు పూర్తిగా నత్తనడకన సాగుతున్నాయి. ఈ వర్షాకాలంలోనైనా బ్రిడ్జి నిర్మాణం పూర్తయి నల్లమల సమీపంలోని గ్రామాల ప్రజలకు రహదారి ఇబ్బంది ఉండదనుకున్న ప్రజల ఆశ నిరాశగానే మారింది. ఈ సంవత్సరం కూడా నల్లమల సమీపంలోని గ్రామాల ప్రజలకు రహదారిలేక నరకయాతన పడే పరిస్థితి.

పునాదులకే పరిమితం

ఏడాది కిందట ప్రారంభమైన హైలెవల్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతూ పునాదుల వద్దే ఉన్నాయి. పనుల్లో కదలిక లేకపోవడం పట్ల ప్రజలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. నల్లమల సమీప గ్రామాలైన మొలచింతలపల్లి, ముకిడిగుండం, గేమ్యానాయక్ తండా, మేదరబండ, చెంచుగూడెంలకు చెందిన ప్రజలు రాకపోకలకు నరకయాతన పడుతున్నారు. ఒకపక్క నార్లాపూర్‌లో ఉన్న పెద్దవాగు వర్షాకాలంలో ఉద్ధృతంగా పారితే రాకపోకలు బందవుతాయి. మొలచింతలపల్లి, ముకిడిగుండం మధ్యనున్న వాగు కూడా ఉద్ధృతంగా పారితే రాకపోకలు బందవుతాయి. ఈ గ్రామాల ప్రజలు సమస్యల సుడిగుండంలో ఇరుక్కున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఉడుముల వాగుపై ఏడాదిగా పునాదుల వద్దే ఉండటంపై అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈ వర్షాకాలంలోనే పూర్తి చేసేలా కృషిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రూ.5కోట్లు మంజూరైనా..

పీఆర్ నిధుల నుంచి రూ.5కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించి మంత్రి జూపల్లి పనులను ప్రారంభించినా నేటికీ పునాదుల వద్దే పనులు ఉన్నాయని, ఇంత నిర్లక్ష్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి పనిలో పూర్తిగా శ్రద్ధ వహిస్తామని గొప్పలు చెబుతూ.. ఏళ్ల తరబడి పనులు పెండింగ్‌లో ఉంచడం సరికాదని అంటున్నారు. పాలకులు స్పందించి నల్లమల గ్రామాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఆయా గ్రా మాల ప్రజలకు రహదారి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

ఏడాదవుతున్నా.. పూర్తికాలేదు



నల్లవల్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు ఏడాది కావస్తున్నా పూర్తి కాలేదు. కాంట్రాక్టర్లు, పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతుంది. ఇప్పటికైనా పనులు వేగవంతం చేసి నిర్మాణం పూర్తి చేయాలి.

– నల్లవల్లి రాజేందర్, ముకిడిగుండం

పాలకుల నిర్లక్ష్యం వల్లే బ్రిడ్జి పనులు ఆగిపోయాయి



స్థానిక పాలకుల నిర్లక్ష్యం మూలంగానే బ్రిడ్జి నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించడం లేదు. కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పాలకుల పర్యవేక్షణలో నిరంతరం పనులు జరిగేలా చూడాలి.

– శ్రీరాములు, మొలచింతలపల్లి

లోకల్ వాయిస్

పోడు భూములకు పట్టాలివ్వాలి



కొల్లాపూర్‌రూరల్: ఎల్లూరు పంచాయతీలో పోడు భూములకు గ్రామస్తులకు పట్టాలివ్వాలి. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో బ్యాక్ వాటర్ వచ్చి మా గ్రామం పూర్తిగా మునిగిపోయింది. అప్పటి నుంచి ఫారెస్ట్ భూముల్లో గృహాలు ఏర్పాటు చేసి జీవిస్తున్నాం. 60 కుటుంబాలు పోడు భూములను శిస్తు చేసుకుంటున్నాం.

– చంటి, ఎర్రగట్టుబొల్లారం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

కొల్లాపూర్‌లో 3సెం.మీ వర్షపాతం నమోదు

కొల్లాపూర్: కొల్లాపూర్‌లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకూ వర్షం కురిసింది. శుక్రవారం రాత్రి నుంచి తెల్లవారుఝాము వరకూ చిరుజల్లులు కురిశాయి. ఉదయం 8గంటల వరకూ 7.04 మి.మీ వర్షపాతం నమోదైంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో కొల్లాపూర్‌లో మొత్తం 3 సెం.మీ వర్షపాతం నమోదైంది.

ముసురు వర్షంతో పంటలకు జీవం

పెద్దకొత్తపల్లి: మండలంలో శనివారం తెల్లవారుజామున కురిసిన ముసురు వర్షం ఖరీఫ్ పంటలకు జీవం పోసింది. మండలంలో అత్యధికంగా మొక్కజొన్న పంటసాగు చేసిన రైతులు పైపాటి ఎరువుగా యూరియా వేశారు. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వర్షం ఎంతో ఉపయోగపడింది. పంటలు కళకళలాడుతున్నాయి. కొందరు రైతులు బోర్లు, బావుల వద్ద రబీలో వేరుశనగ వేసుకునేందుకు దుక్కులను తయారు చేస్తున్నారు.

'అధికారికంగా విమోచన దినం'

పెద్దకొత్తపల్లి: తెలంగాణ విమోచన దినం రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం మండల నాయకులు లింగస్వామి కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి మూడేళ్లయినా రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో రాజు, శివ, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లను ఆదుకోవాలి

పెద్దకొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఫొటో గ్రాఫర్లకు రుణ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్లు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ, రాజు, మద్దిలేటి, సుధా పాల్గొన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోండి



మాట్లాడుతున్న సీఐ.శ్రీనివాసరావు

కొల్లాపూర్/కోడేరు/పెంట్లవెల్లి/ పెద్దకొత్తపల్లి : వినాయక చవితి ఉత్సవాల్లో ఎటువంటి అపశ్రుతులు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించాలని సీఐ. శ్రీనివాసరావు సూచించారు. శనివారం ఆయన ఆయా మండల కేంద్రాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం శాంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆయా మండలాల ఎస్ఐ పాల్గొని ఉత్సవాల నిబంధనలు వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తమపేర్లను ముందస్తుగా పోలీస్‌స్టేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రోడ్లకు అడ్డంగా విగ్రహాలు ఏర్పాటు చేయవద్దని పేర్కొన్నారు. పెద్దవిగ్రహాల వద్ద భక్తులు దర్శించుకునేందుకు వీలుగా బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. తప్పనిసరిగా మైక్ పర్మిషన్లు డీఎస్పీ కార్యాలయం నుంచి తీసుకోవాలన్నారు. రాత్రి 10 గంటలలోగా సాంస్కృతిక కార్యక్రమాలు ముగించాలని.. అంతవరకే మైక్ శబ్దాలు ఉంచాలన్నారు. నిమజ్జనానికి అన్నిరకాల అనుమతులున్న వాహనాలను మాత్రమే వినియోగించాలన్నారు. డీజేలు ఏర్పాటు చేసేదిలేదని తేల్చిచెప్పారు. కొల్లాపూర్‌లో మంత్రి పీఏ.జూపల్లి రామారావు, ఎంపీపీ నిరంజన్‌రావు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఎక్బాల్, ఫయాజ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి: లై

సాక్షి నాగర్‌కర్నూల్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017
మన కొల్లాపూర్



తపాలా ఉద్యోగులకు మద్దతు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది. తమ డిమాండ్లను పరిష్కరించాలని దీక్షలు చేపట్టిన ఉద్యోగుల సమ్మెకు శనివారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హెచ్.రాజేష్, రాజశేఖర్ రావు, కరుణాకర్‌రావు, విజయ్‌కుమార్, వార్డుమెంబర్ శ్రీను మద్దతు పలికి దీక్షలో కూర్చున్నారు. ఉద్యోగులు శేఖర్, జాఫర్, మతీన్‌పాష, ఆడివన్న, రాము, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తపాలా ఉద్యోగులకు మద్దతుగా కూర్చున్న టీఆర్ఎస్ నాయకులు

మొక్కల బాధ్యత తీసుకోవాలి

కొల్లాపూర్‌రూరల్: ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్సై వెంకటసత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ముకిడిగుండంలో సర్పంచ్ లోకేష్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామస్తులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. అడవులను కాపాడాలని, అడవులను నరికితే చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఇంటి దగ్గర మొక్కలు నాటి సంరక్షించి ముందు తరాలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. అనంతరం గేమ్యా నాయక్ తండా వెళ్లే రహదారి వెంట మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంతోపాటు తీగలపల్లి, జనుంపల్లి తదితర గ్రామాలలో కోడేరు ఎస్సై షేక్‌షఫీ ఆధ్వర్యంలో హరితహారం పథకం కింద శనివారం మొక్కలు నాటారు.



కోడేరు: ఆలయం వద్ద మొక్క నాటుతున్న ఎస్సై షేక్‌షఫీ

ఎస్పీ ఆదేశాల మేరకు మొక్కలు నాటడం జరుగుతుందని, నాటిన మొక్కలను ప్రతిఒక్కరూ సంరక్షించుకునే బాధ్యత కూడా ఉందని సూచించారు. ప్రస్తుతం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 1500లకు పైగా మొక్కలను వివిధ స్థలాల్లో, రోడ్లకిరువైపులా నాటామన్నారు. ఏఎస్ఐ ఇస్మాయిల్, పోలీస్ సిబ్బంది, కృష్ణారావు, సురేందర్, ఎల్లస్వామి, మల్లేష్, వరణ, నరేందర్, సంపత్, అంజి, తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్: మొక్క నాటుతున్న ఎస్సై వెంకటసత్యనారాయణ తదితరులు

Zone Guide

22న క్రీడా జట్ల ఎంపిక

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 22న పెంట్లవెల్లి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీలో అండర్ –14, అండర్–17 బాలబాలికల జట్లు ఎంపిక చేయనున్నట్లు పీఈటీ సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు ప్రకాష్‌సింగ్ తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల బాల, బాలికలు ఉదయం 10గంటలకు చేరుకోవాలని తెలిపారు. వివరాలకు 8008849633 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా చంద్రకుమార్



కొల్లాపూర్: బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా మర్రి చంద్రకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు బీజేవైఎం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్‌రాథోడ్, మండల అధ్యక్షుడు హరిలాల్‌నాయక్ శనివారం నియామకపు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ, మండల నాయకులకు చంద్రకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్వ్యూ

హరితహారం లక్ష్యాన్ని చేరుకుంటాం

– నాసర్‌రెడ్డి, ఎంపీడీఓ



కొల్లాపూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ మండలానికి ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేస్తామని ఎంపీడీఓ నాసర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

ప్రశ్న: హరితహారంలో మండల టార్గెట్ ఎంత?

జ: మండలంలో హరితహారానికి 6లక్షలు మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టింది.

ప్రశ్న: ఇంత వరకు ఎన్ని మొక్కలు నాటారు?

జ: ఇప్పటి వరకు గ్రామాలు, పట్టణంలో కలిపి 2లక్షల పైచిలుకు మొక్కలు నాటాం.

ప్రశ్న: మిగిలిన టార్గెట్ ఎప్పటి వరకు పూర్తి చేస్తారు?

జ: వచ్చేనెల వరకు మిగిలిన టార్గెట్ ప్రకారం 4లక్షల మొక్కలు నాటేందుకు గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులను సిద్ధం చేశాం.

ప్రశ్న: మొక్కల సంరక్షణ బాధ్యత ఎవరిది?

జ: ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. సంరక్షణ బాధ్యత కూడా వారిపైనే ఉంచాం.

ప్రశ్న: హోం ప్లాంట్ మొక్కలు సరఫరా అయ్యాయా?

జ: ఇప్పటి వరకు హోం ప్లాంట్స్ సరఫరా కాలేదు. త్వరలో అధికారులు పంపుతామని చెప్పారు. పంపిన వెంటనే మొక్కలన్నీ గ్రామాలకు సరఫరా చేసి నాటించటానికి కృషిచేస్తాం.

ఘనంగా శ్రావణమాస పూజలు

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్టలో ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజనలు చేసి స్వామివారిని ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సబ్సిడీపై జింక్‌సల్ఫేట్ పంపిణీ

కొల్లాపూర్: మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో సబ్సిడీపై రైతులకు ఇచ్చే జింక్‌సల్ఫేట్ అందుబాటులో ఉందని ఏఓ.నాగరాజు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలానికి 7.26 మెట్రిక్ టన్నుల జింక్‌సల్ఫేట్ మంజూరైందన్నారు. 10 కేజీల బస్తా సబ్సిడీపై రూ.300కు ఇవ్వనున్నట్లు తెలిపారు. 25శాతం రాయితీ రైతులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. జింక్‌సల్ఫేట్ అవసరమైన రైతులు తమ పాసుపుస్తకాలు, ఆధార్ జిరాక్స్ కాపీలతో వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

రుబెల్లా వ్యాక్సినేషన్ పంపిణీ



వ్యాక్సిన్లు వేసిన విద్యార్థులతో వైద్యసిబ్బంది

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ పాఠశాలలో వైద్య సిబ్బంది శనివారం విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు 9నెలల నుంచి 15ఏళ్ల వరకు వ్యాక్సిన్లను తీసుకోవాలని సూచించారు. ప్రాణాంతకరమైన వ్యాధి నుంచి టీకాలు రక్షిస్తాయన్నారు. 525మంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గిరిధర్, ఏఎన్‌ఎంలు భాగ్యమ్మ, సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న జూపల్లి అరుణ్

పెంట్లవెల్లి: మిషన్ భగీరథలో భాగంగా మండలంలోని కొండూరులో రూ.15లక్షల 80వేలతో నిర్మించే 60వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మాణానికి శనివారం జూపల్లి అరుణ్ భూమిపూజ చేశారు. అనంతరం ఉన్నత పాఠశాలలో నిర్మించిన మూడు గదులను ప్రారంభించారు. వీపనగండ్ల మండల అధ్యక్షుడు గోపాల్, విద్యా కమిటీ చైర్మన్ పరమేష్, రైతు కమిటీ నాయకులు వెంకట్రాముడు, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన నేతలు

నాగర్‌కర్నూల్ క్రైం: సీఎం వైఖరికి నిరసనగా వామపక్ష పార్టీలు ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద శనివారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ సీపీఐ నేతలు భారీగా తరలివెళ్లారు. రాష్ట్రంలో 30ఏళ్లుగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌గా ఉండగా అది రద్దు చేసి ప్రజల గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వాక్ స్వాతంత్య్ర హక్కుకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతోనే ధర్నాచౌక్ నిర్వహించామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్‌నర్సింహా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొమ్ము భరత్, కేశవులుగౌడ్, వెంకటయ్య నేతలు తరలివెళ్లారు.

మోడల్ స్కూల్ ప్రవేశానికి పరీక్షలు



పరీక్షరాస్తున్న విద్యార్థులు

కోడేరు: మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ఉదయం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. 6,7,9 తరగతుల్లో చదివేందుకు పరీక్షలు నిర్వహించగా.. ఆరో తరగతికి 12మంది, ఏడో తరగతికి ముగ్గురు, 9వ తరగతి చదివేందుకు 9మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరితో పరీక్షలు నిర్వహించి మార్కుల జాబితాను సోమవారం ఉదయం 10గంటలకు ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో ఉంచనున్నట్లు ప్రిన్సిపాల్ ఉమశ్రీ తెలిపారు. పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

వెలగని హైమాస్ట్ లైట్లు



ఊర్కొండ: మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో వేలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన హైమాస్ట్ లైట్లు వెలగక చీకట్లో ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి హైమాస్ట్ లైట్లు మరమ్మతు చేసేలా చర్యలు తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440779792

ఆగని విద్యుత్ ప్రమాదాలు

- ఇనుప స్తంభాలు తొలిగించడంలో అశ్రద్ధ
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

కల్వకుర్తి: విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం సిబ్బంది నిర్లక్ష్యంతో గ్రామంలో విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్తంభాలు తాకితే విద్యుత్ షాక్ వస్తుందని తెలిసినా వాటిని తొలిగించడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నారు. రెండు రోజుల కిందట స్తంభం స్టే వైర్ తగిలి రెండు గొర్రెలు చనిపోయాయి. మండలంలోని తాండ్రలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. పాత స్తంభాలు, తీగలు తాకితే విద్యుత్ షాక్ వస్తుంది. కొన్నింటిని విద్యుత్ అధికారులు మార్చినా ఇంకా ఉన్నాయి. కొన్ని చోట్ల సిమెంట్ స్తంభం పాతినా వాటి స్థానంలో ఉన్న ఇనుప స్తంభం నుంచి తీగలు మార్చడానికి శ్రద్ధ చూపటంలేదు.

60ఏళ్ల కిందట

60ఏళ్ల కిందట పాతిన ఇనుప స్తంభాలు 10వరకు ఉన్నాయి. చాలా చోట్ల విద్యుత్ తీగలు బలహీనపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటి స్థానంలో కొత్తవి వేయాల్సి ఉంది. స్టే వైర్లు బిగించని చోట స్తంభం వంగి ప్రమాదం చోటు చేసుకుంటుంది. స్టేవైరు ఉన్న చోట వాటి మధ్యలో గార్డు లేక కింద తాకితే ప్రమాదం జరుగుతోంది. వైర్లు కిందికి వేలాడుతూ ప్రమాదంగా ఉన్నాయి. స్తంభాలకు ప్రజలు కంప రక్షణగా పెడుతున్నారు.





గ్రామంలో ఇనుప స్తంభం, విద్యుత్ ప్రమాదంలో చనిపోయిన గొర్రెలు (ఫైల్)

నాలుగు ప్రమాదాలు

గ్రామంలో ఏడాదిలో నాలుగు ప్రమాదాలు జరిగాయి. ఇద్దరు వ్యక్తులకు విద్యుత్ షాక్ గురై తృటిలో ప్రమాదం నుంచి బయట పడ్డారు. సిబ్బంది నిర్లక్ష్యంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చంద్రయ్య, మైబు గాయపడ్డారు. రైతు రాములు పొలం నుంచి ఇంటికి తోలుకుస్తుండగా విద్యుత్ స్తంభం తాకి విద్యుత్‌షాక్ గురై చనిపోయింది. రెండు రోజులు కిందట గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద స్తంభం స్టే వైరు తగిలి గొర్రెలు రెండు చనిపోయాయి.

ఫిర్యాదు చేసినా..

సమస్యపై నెల రోజులు కిందట కల్వకుర్తిలోని ప్రజావాణిలో సర్పంచి ఫిర్యాదు చేసినా చర్యలేదు. రెండు నెలల కిందట స్తంభాలు బిగించి ఆ తర్వాత నెలకు ట్రాన్స్‌ఫార్మర్ బిగించిపోయారు. కాని కన్షెన్ ఇవ్వలేదు.

గొర్రెలు చనిపోయాయి



దేవాలయం వద్ద పక్కనే పొలంలో గొర్రెలు మేపుతుండగా రెండు గొర్రెలు ఇనుప స్తంభం వద్ద స్టే వైరు తగిలి చనిపోయాయి. విద్యుత్ సిబ్బంది వారి నిర్లక్ష్యం వల్లనే స్తంభానికి షాక్ వచ్చింది. నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

– వెంకటయ్య, గొర్రెల కాపరి, తాండ్ర

సమస్యలు పరిష్కరిస్తాం

గ్రామంలోని అన్ని విద్యుత్ సమస్యలు గుర్తించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఏఈ అమర్ సింగ్ తెలిపారు. ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలు బిగిస్తామని, అవసరమైన చోట తీగలు లాగుతామని చెప్పారు.

– విద్యుత్ ఏఈ అమర్ సింగ్

న్యూస్ బాక్స్

అధికారిపై చర్యలు తీసుకోవాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కల్వకుర్తి రూరల్: మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సప్తగిరి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్రకార్యవర్గసభ్యులు నక్కాప్రకాష్ మాట్లాడుతూ బాధ్యత గల పదవిలో ఉన్న సప్తగిరి దళారులతో కుమ్మక్కయ్యారని చెప్పారు. వెంటనే ఆయన్ని సస్పెండ్ చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నగర కార్యదర్శి కొవ్వూరిలక్ష్మీకాంత్, తదితరులున్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

వెల్దండ: మండలంలోని కొట్రకు చెందిన తిర్మన్‌దాస్ అభిలాష్‌గౌడు అనే విద్యార్థి జాతీయ స్థాయి కరాటేలో పోటీల్లో బంగారు పథకం సాధించినట్లు కరాటే మాస్టర్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జడ్చర్లలో సీఎల్ఆర్ ఆల్ స్టైల్ కరాటే అండ్ కుంగ్‌పూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వెల్దండ మోడల్‌హైస్కూల్ చదువుతున్న స్వప్న, మహేష్, మౌనిక, అనిత బంగారు పథకాలను సాధించారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ తాజోద్దిన్, నిర్వాహకులు అశ్వాక్, మాస్టర్ కుమార్, పీఈటీ రవీందర్ ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేద్దాం

కల్వకుర్తి రూరల్ : కల్వకుర్తి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేద్దామని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి జగన్ అన్నారు. శనివారం మండలంలోని సుద్దకల్‌లో ఎస్సీసెల్ గ్రామకమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలకాంగ్రెస్ అధ్యక్షుడు పవన్‌కుమార్ రెడ్డి, జగన్‌ల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షులుగా కడారినర్సింహ, ఉపాధ్యక్షుడుగా శ్రీను, వెంకటేష్, ప్రధాన కార్యదర్శులుగా ఆంజనేయులు, కుర్మయ్యను ఎన్నుకోగా, మరో 26మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. నాయకులు వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించేలా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ జలందర్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్: మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు నిబంధనలు పాటించేలా చూడాలని ఎస్ఐ జలంధర్‌రెడ్డి సర్పంచులకు సూచించారు. వినాయకచవితిని పురస్కరించుకొని సర్పంచులు, ఎంపీటీసీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణపతి విగ్రహాలను రోడ్లపైనే ప్రతిష్టించి ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేయవద్దని, విగ్రహం గద్దె కింద ఎలాంటి వస్తువులు నిల్వ చేయరాదని, మండపాల వద్ద వలంటీర్లను నియమించాలని సూచించారు. డీఎస్పీ ఆమోదం లేకుండా స్పీకర్లను ఏర్పాటు చేయొద్దని ఎస్ఐ జలంధర్‌రెడ్డి పేర్కొన్నారు. సర్పంచులు జిల్లెల రాములు, వట్టిపుకృష్ణయ్య, సత్యం, భీమ్లానాయక్, వెంకటయ్యగౌడ్, పద్మకృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, మార్చాల ఉపసర్పంచ్ మదనుమోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



మొక్కలు నాటుతున్న చైర్మన్, ఫొటోగ్రాఫర్లు

కల్వకుర్తి రూరల్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం కల్వకుర్తిలో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి ఫొటోస్టూడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహరం కార్యక్రమానికి నగర పంచాయతీ చైర్మన్ శ్రీశైలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బస్టాండ్ సమీపంలోని డివైడర్‌పై మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతో పాటు ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. ఫొటో గ్రాఫర్లందరూ నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యతను తీసుకోవాలని చైర్మను శ్రీశైలం సూచించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటో గ్రాఫర్లంతా ఉత్సాహంతో పండుగను నిర్వహించుకొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సాధిక్‌ఖాన్, మొయిన్‌ఖాన్, వెంకట్, పురుషోత్తంగాంధీ, ముజీబ్, వాహేద్, గోవర్ధన్‌రెడ్డి, తన్విర్, హసన్, గౌస్, పహీం, లడ్డూ, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీమతి చిమ్ముల అనిత భర్త హరీష్‌రెడ్డి, నివాసం : మాచినోనిపల్లి గ్రామం, వంగూరు మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా వారు నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం, ఉప్పలపహాడ్ గ్రామం వద్ద గల సర్వే నం.140/ఎ, విస్తీర్ణం ఎ.1-19 గుంటలు, 142/ఎ విస్తీర్ణం ఎ. 3-08 గుంటలు, 140/ఏఎ విస్తీర్ణం 4-00 మరియు 140/ఇ విస్తీర్ణం ఎ.4-00 (మొత్తం విస్తీర్ణం ఎ.12-27 గుంటలు) గల భూములను 1) శ్రీమతి చిమ్ముల భారతమ్మ భర్త బాచిరెడ్డి, 2) కుమారి చిమ్ముల సిరి బిందు తండ్రి బాచిరెడ్డి 3) కుమారి చిమ్ముల హరిబిందు తండ్రి బాచిరెడ్డి అందరి నివాసం : మాచినోనిపల్లి గ్రామం, వంగూరు మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా వారి నుండి తేదీ : 26-07-2017న అమ్మకం ఒప్పందం క్రింద కొనుగోలు చేశారు మరియు అమ్మకం ప్రతిఫలం మొత్తం రూ.26,30,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై వేలు మాత్రమే) నుండి పాక్షిక అమ్మకం ప్రతిఫలం నిమిత్తం రూ.6,60,000/- (రూపాయలు ఆరు లక్షల అరవై వేలు మాత్రమే) ల మొత్తాన్ని చెల్లించారు. పై సదరు పేరుగల అమ్మకం దారులు నాక్లయింట్ పేరున 26.07.2017 తేదీన అమ్మకం ఒప్పందం కూడా అమలు చేశారు మరియు మిగిలిన ప్రతిఫలం చెల్లించిన మీదట నా క్లయింట్ పేరు క్రమబద్ధ నమోదిత సేల్ డీడ్ రాసుకొనుటకు అంగీకరించారు. అందువలన నా క్లయింట్ అమ్మకం ప్రతిఫలం మిగిలిన మొత్తాన్ని చెల్లించుటకు సిద్ధంగా ఉన్నారు మరియు ఆమె ఖర్చులతో క్రమబద్ధ నమోదిత సేల్‌డీడ్ పొందుటకు సిద్ధంగా ఉన్నారు మరియు సదరు అవసరం కొరకు అమ్మకందారులను సంప్రదించారు కానీ అమ్మకం దారులు వారిచే అంగీకరించబడినట్లుగా నమోదిత సేల్‌డీడ్ రాసుకొనుటలో విఫలమయ్యారు. అందువలన నా క్లయింట్ 26-07-2017 తేదీన అమ్మకం ఒప్పందం షరతుల ప్రకారం అమలు చేయుట కొరకు 11-08-2017న గౌరవనీయ జిల్లా న్యాయమూర్తి, మహబూబ్‌నగర్ వారి న్యాయస్థానంలో సివిల్ దావా ధాఖలు చేశారు. అది అపరిష్కృతంగా ఉంది. నా క్లయింట్ యొక్క అమ్మకం దారులు పైన తెలిపిన భూములను నా క్లయింట్‌తో గల ఒప్పందాన్ని మరుగుపరుస్తూ మూడవ పార్టీలకు మరోసారి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. అందువలన పైన తెలిపిన భూములకు సంబంధించి పైన తెలిపిన అమ్మకం దారులతో ఏదేని ఒప్పందం, కాంట్రాక్టు, అమ్మకం మార్పిడి మొ॥వి కుదుర్చుకోరాదని లేదా కొనుగోలు చేయరాదని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది. ఏ వ్యక్తి అయినా ఈ బహిరంగ ప్రకటనను విరుద్ధంగా కొనుగోలు చేసినా లేదా అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్న వారు తమ స్వంత నష్టపూచీపై చేసిన వారవుతారు మరియు పైన తెలిపిన భూములను సంబంధించి ఎటువంటి హక్కు లేదా టైటిల్ పొందలేరు. అందువలన ఈ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది.

సం/- **కె. శ్రీనివాస్** అడ్వకేట్,
ఫ్లాట్ నం. 402, వినయ్‌నగర్ కాలనీ సైదాబాద్,
హైదరాబాద్ - 500059 ఫోన్ : 9849435060

సాక్షి
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017
మన కల్వకుర్తి


వెండితెర



కల్వకుర్తిలో..

పార్థసారధి :నేనే రాజు నేనే మంత్రి
అశోక : జయ జానకి నాయక
నేషనల్ : లై

ప్రశాంతంగా షాపుల వేలం

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని కూరగాయాల మార్కెట్‌లో ఉన్న నగర పంచాయతీ షాపులకు శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. చైర్మన్ శ్రీశైలం, కమిషనర్ సాబేర్‌అలీ సమక్షంలో వేలం పాట నిర్వహించారు. మార్కెట్‌లోని 13వ షాపును రూ.24వేల400కు గోపిరెడ్డి రాంరెడ్డి దక్కించుకోగా, షాపు నంబర్ 14ను రూ.16వేల 200కు బచ్చు మురళీ కైవసం చేసుకొన్నారు. హోరాహోరీగా వేలం జరిగింది. దాదాపు పదిహేను మంది వ్యాపారులు షాపుల కోసం పోటీ పడ్డారు.

సమస్యల పరిష్కారానికి కృషి

• ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్: నియోజకవర్గంలోని వసతి గృహాలలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే చల్లావంశీచంద్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మండలపరిషత్ సమావేశమందిరంలో నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలలో విద్యార్థుల ఎంపిక కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు వార్డెన్లు మాట్లాడుతూ ప్రతి హాస్టల్‌లో ప్రధానంగా తాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి స్పందిస్తూ నియోజకవర్గంలో తాగు నీటి ఎద్దడి నివారణ కోసం పలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తన అభివృద్ధి నిధులలో అధిక శాతం తాగునీటి ఎద్దడి నివారణకు ఖర్చు చేస్తున్నానని వెల్లడించారు. వసతిగృహంలో నీటి సమస్యను తీర్చేందుకు తన వంతు సహకారమందిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు సీట్లను ఖరారు చేశారు. కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ అధికారులు వెంకటేశ్వరి, శేఖర్‌రెడ్డి, రాజేందర్, ఆర్డీఓ రాజేష్‌కుమార్, ఎంపీడీఓ విశ్వనాథం, తహసీల్దారు మంజుల, హాస్టల్‌వార్డెన్లు ఉన్నారు.

Zone Guide

నేడు మంత్రి లక్ష్మారెడ్డి రాక

ఊర్కొండ: మండలంలోని వివిధ కార్యక్రమాల నిమిత్తం వైద్య ఆరోగ్య శాఖమంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి ఆదివారం మండలంలో పర్యటించనున్నారు. ఉదయం జకినాలపల్లిలో చెట్లు నాటేకార్యక్రమం, ఊర్కొండ మండల కేంద్రంలో బోరుమోటార్‌ల ప్రారంభం, జగబోయిన్‌పల్లిలో సబ్‌స్టేషన్‌ల ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఎంపీపీ దీపగోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిరినాయక్ శనివారం తెలిపారు.

వెల్దండకు ఎమ్మెల్యే రాక

వెల్దండ: వెల్దండ మండల కేంద్రంల్లో నిర్వహించే రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి హాజరవుతున్నట్లు మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు జన్మదిన వేడుకలను నిర్వహిస్తామన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

విద్యుదాఘాతంతో గొర్రె మృతి

కల్వకుర్తి రూరల్ : మండలంలోని తాండ్రలో శనివారం ఉదయం విద్యుత్‌షాక్‌కు గురై గొర్రె మృతి చెందింది. బాధితుడు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఉన్నతపాఠశాల సమీపంలో గొర్రె గడ్డి మేస్తుండగా ప్రమాదం సంభవించి అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. మూడ్రోజుల క్రితం గ్రామంలోని విద్యుత్‌షాక్‌తో మూడు గొర్లు చనిపోయావన్నారు. వరుస ప్రమాదాలతో గొర్లు చనిపోతున్నాయని, అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

ఊర్కొండపేట ఆలయంలో వ్రతాలు

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం ఘనంగా వ్రతాలు నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో అభయుని ఆలయంలో వ్రతాలు చేశారు. కోరుకున్న కోర్కెలు తీర్చే అభయుడిగా పేరున్న ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతి శని, మంగళవారాలలో వందలాది మంది భక్తులు తరలివచ్చి వ్రతాలు, పూజలు చేస్తుంటారు. వ్రతాలు చేస్తే కోరుకున్న కోరిక నెరవేరుతుందని భక్తులు నమ్ముతారని ఆలయ అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రామేశ్వరశర్మ, అర్చకులు శ్రీరాములు, దత్తుశర్మ, శ్రీనుశర్మ, ప్రవీణ్, ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

ఊర్కొండ: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ విగ్రహాల కమిటీ సభ్యులతో ఎస్ఐ బాలకృష్ణ సమావేశం నిర్వహించి సూచించారు. శనివారం గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి గణేష్ ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఇట్టి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, మద్యం తాగి ఊరేగింపులో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వంగూరు: గ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించడం, ప్రతీరోజు పూజలు చేయడం తర్వాత నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ వీరబాబు అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో అఖిలపక్షాల నాయకులు, యువజనసంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజే ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గణేష్‌రావు, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, టీడీపీ మండలాధ్యక్షులు బాలస్వామిగౌడ్, సర్వారెడ్డిపల్లి సర్పంచ్ పుల్లయ్య, రైతు సంఘం నాయకులు శివరాములు పాల్గొన్నారు.

సమాజ సేవ చేపట్టాలి

వెల్దండ: సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని వాసవి క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ జూలూరి రమేష్ బాబు పేర్కొన్నారు. శనివారం వెల్దండలో బిక్కుమండ్ల ముత్యాలు విగ్రహ ఏర్పాటుకు ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రమేష్‌బాబు హాజరైనారు. ముత్యాలు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని వెల్దండకు గొప్పపేరు తీసుకువచ్చారన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు జంగయ్య, లలితాంబ ఉన్నారు.

సమస్యల పరిష్కారం పీఆర్టీయూ ధ్యేయం

– జిల్లా అధ్యక్షుడు రాంచంద్రరావు


సభ్యత్వాన్ని అందజేస్తున్న రామచంద్రరావు

కల్వకుర్తి రూరల్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే ఏకైక సంఘం పీఆర్టీయూ టీఎస్ మాత్రమేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచంద్రరావు అన్నారు. శనివారం మండలంలోని యంగంపల్లి, జిల్లెల, మార్చాల, కుర్మిద్ద, జీడీపల్లి, ఎల్లికట్ట, తోటపల్లి, బెక్కెర, వేపూరు, సుద్దకల్, గుండూరు, రామగిరి, రఘుపతిపేట, పట్టణంలోని బాలురాంనగర్, సీపీఎస్ గాంధీనగర్, బొక్కలగుంట, సత్యసాయినగర్, తదితర ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలను సందర్శించి పీఆర్టీయూ సభ్యత్వాన్ని చే యించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రాంచంద్రరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, సమస్యల పరిష్కారంలో పోరాడతా మన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మ సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబులశ్రీను, శ్రావణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయభాస్కర్, నాయకులు జంగయ్య, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బాబురావు, విష్ణువర్ధన్, రవి, విక్రంరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

రుబెల్లా టీకాలు వేయించుకోవాలి

కల్వకుర్తి రూరల్: ప్రతి విద్యార్థి రుబెల్లా టీకాలు వేయించుకునేలా చూడాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటదాస్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని మార్చాల జిల్లాపరిష త్ ఉన్నత పాఠశాలలో రుబెల్లా తట్టు టీ కా వేసే కార్యక్రమాన్ని వెంకటదాస్ ప్రా రంభించారు. రోగనిరోధకత కోసమే టీకాలు వేస్తున్నామని వెంకటదాస్ చెప్పారు. మండలంలోని ఎల్లికట్టలో సర్పంచ్ రాకేష్‌శర్మ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జీహెచ్‌ఎం వివేకానంద, డాక్టర్ బాబర్, వైద్యసిబ్బంది నటరాజు, ఉపాధ్యాయులు ఎస్‌ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

వంగూరు: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకట్‌దాస్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలలో వ్యాక్సిన్ తీరును ఆయన పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ముత్యాలు వర్ధంతి

వెల్దండ: వెల్దండ గాంధీగా పిలిచే బిక్కుమండ్ల ముత్యాలు వర్ధంతిని శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. సర్పంచ్ చిందం లక్ష్మీ ముత్యాలు సేవలను కొనియాడరు. విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. స్థలాన్ని దానం చేశారని ఆమె తెలిపారు. ఆయన ఇచ్చిన స్థలంలో ప్రభుత్వ పాఠశాల, మోడల్‌హైస్కూల్, కస్తూర్భగాంధీ పాఠశాలలను ఏర్పాటు చేశారని వివరించారు. అనంతరం ఆయ న చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

వెల్దండ: ప్రభుత్వం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయకార్యదర్శి సైదులు, మండల అధ్యక్షుడు పర్వతాలు, శంకరయ్య, యుటీఎఫ్ అధ్యక్షుడు వెంకటయ్య, పీఆర్‌టీయూ రవిందర్, ఉన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

వంగూరు: వంగూరు మండలంలో 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో సాగుచేసిన మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని వ్యవసాయాధికారిణి తనూజారాజు అన్నారు. సోమవారం వంగూరు గ్రామసమీపంలో మొక్కజొన్న పంటను ఆమె పరిశీలించారు. పత్తిపంటల పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదని ఆమె అన్నారు. ఆమె వెంట ఏఈఓ సంతోష్ ఉన్నారు.

చెదురుపల్లి యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

వెల్దండ: మండలంలోని చెదురుపల్లిలో శనివారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ యువజన కాంగ్రెస్ కమీటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగయ్య, ఉపాధ్యాక్షుడిగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా రమేష్, శివకుమార్, రాఘవేందర్, కార్యదర్శులుగా శ్రీనువాసులు, శివరాజ్‌తో పాటు 20మందితో కమీటిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, శివసాయి, రామస్వామి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.